నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నల్లగొండ
గురువారం | మే 30, 2024 | www.navatelangana.com

సామాజికవేత్త హన్యా నాయక్‌కు అంతర్జాతీయ అవార్డు



నవతెలంగాణ-మిర్యాలగూడ

సామాజికవేత్త హన్యానాయక్‌కు అంతర్జాతీయ అవార్డు దక్కింది. ఇటీవల తమిళనాడులో నిర్వహించిన అంతర్జాతీయ ప్లాటినం లీడర్‌షిప్ అవార్డు ప్రధాన ఉత్సవంలో ప్రముఖులు ఆయనకు అవార్డుతో పాటు సర్టిఫికెట్ అందజేశారు. హన్యా నాయక్ అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం వల్ల ఆయన చేసిన సామాజిక సేవలను గుర్తించి అంతర్జాతీయ అవార్డు అందించినట్లు ప్రముఖులు తెలిపారు. తనకు అవార్డు అందించినందుకు డీకే అంతర్జాతీయ ఫౌండేషన్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు.

నివాళులర్పించిన శాసనమండలి చైర్మెన్, ఎమ్మెల్యే



నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల పట్టణ కేంద్రానికి చెందిన ఈనాడు రిపోర్టర్ పాటి మోహన్‌రెడ్డి, పాటి మాధవరెడ్డిల మాతృ మూర్తి పాటి అనసూయమ్మ ఇటీవల మరణించింది. బుధవారం ఆమె దశదినకర్మకు హాజరైన శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం వేర్వేరుగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ జిట్ట నగేష్, పలువురు కౌన్సిలర్లు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాజేస్తున్నారు..!

- ఖతం అవుతున్న చెరువు శిఖం భూములు
- అధికార అండతో అక్రమాలకు తెర
- పట్టించుకోని అధికారులు



నేడు కబ్జాకు గురైన పందిర్లపల్లి చెరువు

వారం రోజుల క్రితం నీళ్లతో ఉన్న పందిర్లపల్లి చెరువు

అధికారంలోకి రాగానే అక్రమాలకు తెర లేపారు. మొన్నటి వరకు గత ప్రభుత్వ అక్రమాలను వేలెత్తి చూపిన నాయకులు నేడు అధికారంలోకి రాగానే అక్రమాలకు ఆజ్యం పోస్తున్నారు. చెరువు భూముల ఆక్రమణ, మట్టి మాఫియా, రేషన్ బియ్యం, గుట్కాల దందాలు చేస్తూ అక్రమ అర్జనకు పాల్పడుతున్నారు. ప్రస్తుతం తీవ్ర వర్షాభావం కారణంగా చెరువులు ఎండిపోవడంతో దానిని అదునుగా తీసుకొని చెరువు శివారు భూములను కబ్జా చేస్తున్నారు. మరికొందరు చెరువు మట్టి తరలింపు పేరిట మట్టి మాఫియాకు తెరలేపారు. మిర్యాలగూడ నియోజకవర్గం చెరువులు ఆక్రమణ గురి కావడంతో పాటు చెరువులో ఉన్న మట్టి అధికార పార్టీ నాయకులకు కాసులు కురిపిస్తోంది.

నవతెలంగాణ-మిర్యాలగూడ

నియోజకవర్గంలోని మిర్యాలగూడ, దామరచర్ల, అడవిదేవులపల్లి, మాడ్గులపల్లి, వేములపల్లి మండలాల్లో ఉన్నచెరువు భూములు కబ్జాకు గురవుతున్నాయి. చెరువులో నీళ్లు లేకపోవడంతో చెరువు శివారు ప్రాంతాల్లో ఉన్న భూములను ఆ పక్కనే ఉన్న రైతులు కబ్జా చేస్తున్నారు. మట్టి తీసి ఆ మట్టి తమ పొలాల సమీపంలో ఉన్న చెరువు భూమిపై పోసి చదును చేసి తమ ఆధీనంలోకి తెచ్చుకుంటున్నారు. మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లి పందిర్లపల్లి చెరువుసర్వే నెం.32లో మిర్యాలగూడ శివారులోని సర్వే నెం.118ను కలుపుకోని సుమారు 480 ఎకరాల్లో చెరువు విస్తరించి ఉంది. ఇందులో ఇప్పటికే సగానికి పైగా కబ్జాకు గురైంది. మండలంలోని రుద్రారం గ్రామంలోని రుద్రప్ప చెరువు సర్వే నెం.111లో 310 ఎకరాలు ఉండగా అందులో140 ఎకరాలు కబ్జాకు గురైనట్లు గతంలో నవతెలంగాణ వెలుగులోకి తెగా రెవెన్యూ అధికారులు స్పందించి విచారణ చేసి చెరువు కబ్జాను అరికట్టాలని, హద్దులునిర్ణయించాలని ఐబీ అధికారులను ఆదేశించారు.

కబ్జా చేసిది ఇలా ...: మిర్యాలగూడ శివారులో ఉన్న పందిర్లపల్లి చెరువును కబ్జా చేస్తున్నారు. కొందరు సర్వే నెం.116, 117లో మొత్తం ఎకరంన్నర పట్టా కలిగి ఉండి దానికే అనుకోని ఉన్న సర్వే నెం.118లో 203.26ఎకరాల చెరువు శిఖం భూమి కలిగి ఉంది. దాంతోపాటు సర్వే నెం.114లో 128.88ఎకరాల బంచరాయి భూములు ఉన్నాయి. సర్వే నెం.114లో బంచరాయి భూమి పూర్తి స్థాయిలో కబ్జా గురైంది. పట్టాదారులు తమపట్టాభూమిని ఎప్పుడో అమ్మేసుకోని శిఖం, బంజరు భూములను కబ్జా చేస్తున్నారు. వీరందరు కూడా ధనవంతులు కావడం, అధికార అండ ఉండడంతో ఆక్రమణ యథేచ్ఛగా సాగిపోతుంది. ప్రస్తుతం భూముల ధరలు విపరీతంగా పెరగడంతో చెరువు శిఖం భూములను కబ్జా చేయాలని ప్రయత్నాలు చేస్తున్నారు. పొలం ఇక్కడి వరకు ఉందంటూ దౌర్జన్యంగా రాత్రికిరాత్రే నీళ్లు ఉన్న కుంటలను మట్టితో పూడ్చి చదునుచేసి తమ ఆధీనంలోకి తెచ్చుకుంటున్నారు. గతంలో ఒక రైతు పొలానికి సర్వే అధికారులు సర్వే చేసినప్పుడు చుట్టుపక్కల రైతులతో పంచనామా నిర్వహించాలి, అనంతరం స్టేట్‌మెంట్ రికార్డు చేయాల్సి ఉండగా సదరు సర్వే అధికారులు హద్దులను చూపించి ఆ చెరువుకు సంబంధం లేని రైతు కాని రాజకీయ నాయకులతో పంచనామా చేసే నివేదికలో సాక్ష్యులుగా పెట్టారు. ఆ అధికారి సర్వే చేసే సమయంలో రైతుల భూములు లేవని ఆ భూమి అంతా చెరువు శిఖం భూమి అని నిర్ధారించి ఉన్నతాధికారులకు నివేదిక అందజేశారు

కబ్జాల నుంచి చెరువులను కాపాడాలి
మెడ రపు నాగరాజు,(మత్స్య కార్మికుడు)



పందిర్లపల్లి చెరువు మత్స్య కార్మికులకు ఉపాధి కల్పిస్తుంది. ఎన్నో ఏండ్లుగా ఆ చెరువుపై ఆధారపడి కుటుంబాన్ని పోషించుకుంటున్నాం. ఇప్పుడు చెరువులో నీళ్లు లేకపోవడంతో చెరువు సమీపంలో ఉన్న భూములు కబ్జాకు గురవుతున్నాయి. దీంతో చెరువు విస్తీర్ణం తగ్గిపోతుంది. చెరువు భూములను కబ్జాల నుంచి కాపాడాలి.

ఫిర్యాదులు చేశాం... చర్యలు తీసుకోవాలి
యార శ్రీనివాస్ (మత్స్య కార్మికుడు)



చెరువు శిఖం భూముల కబ్జాపై ఇప్పటికే సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేశాం. అక్రమాలపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసి వివరించాం. అధికారులు స్పందించి పందిర్లపల్లి చెరువును పూర్తిగా సర్వే చేయించి హద్దులు నిర్ణయించి చెరువు భూములను కాపాడాలి.

సమగ్ర సర్వే చేసి హద్దులను నిర్ణయిస్తాం
శ్రీనివాస్‌రావు ఆర్డీఓ

పందిర్లపల్లి చెరువు భూముల కబ్జాపై మాకు అనేక ఫిర్యాదులు అందాయి. ఈ విషయంపై ఇప్పటికే క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి విచారణ చేపట్టాం. చెరువుకు సంబంధించిన అన్ని రికార్డులనూ తెప్పించుకోని దర్యాప్తు చేస్తున్నాం. చెరువు భూములను కబ్జాకు గురికాకుండా కాపాడేందుకు చెరువు చుట్టూ హద్దులు పెట్టాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించాం.



కబ్జా నుండి చెరువు శిఖం భూమిని కాపాడండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేశ్

నవతెలంగాణ-మిర్యాలగూడ

కబ్జాల నుండి చెరువు శిఖం భూములను కాపాడాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ డిమాండ్ చేశారు. బుధవారం సాయంత్రం మిర్యాలగూడ పట్టణ శివారులో ఉన్న పందిర్లపల్లి చెరువు శిఖం భూములను ఆక్రమణ గురవుతుండగా ఆ భూములను ఆ పార్టీ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 118 సర్వే నెంబర్లు సుమారు 203 ఎకరాలు చెరువు భూమి ఉందని, 114 సర్వే నెంబర్లులో సుమారు 128 ఎకరాలు బంచరాయ భూమి ఉందని తెలిపారు. ఆ భూములను ప్రస్తుతం కొందరు కబ్జా చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. 114 సర్వే నెంబర్లులో బంచరాయి భూమి పూర్తిగా ఆక్రమణకు గురైందని, ఇప్పుడు చెరువు శిఖంగా ఉన్న 118 సర్వే నెంబర్లులో భూములను కూడా కబ్జా చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. పట్టా భూమి ఉందని సాకుతో చెరువు శిఖం భూములను చదును చేసి కబ్జా చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు చూసీచూడనట్టుగా వ్యవహరించడం పై అనుమానాలు కలుగుతున్నాయన్నారు. మిర్యాలగూడ మండలంలో తడకమల్ల గ్రామంలో ఉన్న చెరువు భూములను కబ్జా చేస్తున్నారని చెప్పారు. వెంటనే అధికారులు స్పందించి చెరువు కబ్జాల, మట్టి తరలింపు పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు చెరువు లను పూర్తిస్థాయిలో సర్వేలు నిర్వహించి హద్దులు నిర్ణయించాలని సూచించారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా నాయకులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాగిరెడ్డి మంగారెడ్డి,"కేవీపీఎస్ రాష్ట్ర నాయకులు పరుశు రాములు, నాయకులు పగిడోజు రామ్మూర్తి, కన్నెకంటి రామకృష్ణ, ఉన్నం వెంకటేశ్వర్లు, దేవయ్య, రామారావు, సీతారాములు, బిక్కన్ సాబ్ తదితరులు పాల్గొన్నారు.

నకిలీ పత్తి విత్తనాలను అమ్మితే చర్యలు

నవతెలంగాణ-శాలిగౌరారం



నకిలీ పత్తి విత్తనాలను అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని నకిరేకల్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు రామారావునాయక్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని పీఏసీఎస్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పత్తి విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. పీఏసీఎస్‌లో జీలుగ విత్తనాలు సబ్సిడీపై 30 కేజీల బస్తాకు రూ.1116 అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సౌమ్య శృతి, పిఏసిఎస్ ఆంజనేయులు, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.



ఎలక్ట్రిసిటీ బిల్ కలెక్టర్లకు కనీస వేతనాలు అమలు చేయాలి: సీఐటీయూ

నవతెలంగాణ-నల్లగొండటౌన్

విద్యుత్ శాఖ రెవెన్యూ విభాగంలో కమిషన్ పద్ధతిలో పనిచేస్తున్న బిల్ కలెక్టర్లకు కనీస వేతనాలు నిర్ణయించి అమలు చేయాలని తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు ,సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నల్లగొండ ఎలక్ట్రిసిటీ సూపరింటెండెంట్ ఇంజనీర్‌కు వినతిపత్రం సమర్పించి మాట్లాడారు. గతంలో ఒక పీఆర్‌కు రూరల్ ప్రాంతంలో 2-75 పైసల, టౌన్లలో రెండు రూపాయల చొప్పున కమిషన్ పద్ధతిలో ఇచ్చేవారు. దీనితో పట్టణ ప్రాంతాల్లో సుమారు నెలకు 12000, గ్రామీణ ప్రాంతాల్లో ఆరువేల రూపాయలు వచ్చేది. దీనితో 25 ఏండ్లుగా రాష్ట్రవ్యాప్తంగా 650 మంది బిల్ కలెక్టర్లు జీవనోపాధి పొందుతున్నారని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో భాగంగా గృహవసరాల విద్యుత్ చార్జీలు జీరో బిల్లు రావడంతో బిల్ కలెక్టర్లకి కలెక్షన్ లేక కమిషన్ రావడంలేదని కుటుంబాలు గడవడం ఇబ్బందిగా మారిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ శాఖ రెవెన్యూ విభాగంలో పనిచేస్తున్న బిల్ కలెక్టర్లకు జీవో నెంబర్ 11 ప్రకారం కనీస వేతనాలు పిఎఫ్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలని ఆ కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా అధ్యక్షులు తిరుమల లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి ఎం.పర్వత రెడ్డి, ఎస్.సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఉపాధి కూలీలకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

ఉపాధి కూలీలకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఏపీఓ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ లో పనిచేస్తున్న కూలీలకు గతంలో వారం వారం డబ్బులు వచ్చేవని ఇప్పుడు నెలల తరబడి రాకపోవడం మూలంగా కూలీలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో క్రమేపి నిధులు తగ్గించడం మూలంగా పెద్ద ఎత్తున పెండింగ్ వేతనాలు పేరుకపోయాయని వెంటనే డబ్బులు విడుదల చేసి కూలీలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకనుగుణంగా రోజు వేతనం రూ.600, ప్రతి కుటుంబానికి 200 రోజులు పనులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా నాయకులు గుడిసె లక్ష్మీనారాయణ, జోగు లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండలో ప్రయివేటు క్లినిక్‌ల్లో.. తెలంగాణ వైద్య మండలి సభ్యుల ఆకస్మిక తనిఖీ

- ఎలాంటి అర్హత లేకుండా వైద్య చికిత్సలు
- 55 మంది ఆర్ఎంపీలు, పీఎంపీ లపై కేసులు నమోదు

నవతెలంగాణ-నల్లగొండటౌన్



వైద్య పరంగా ఎటువంటి విద్యార్హత లేకుండా పేద ప్రజల అవసరాలను అవకాశంగా తీసుకొని నిలువు దోపిడీ చేస్తూ వచ్చి రాని వైద్యం చేస్తున్న నకిలీ వైద్యులను గుర్తించి ఎన్ఎంసి చట్టం ప్రకారం కేసులు నమోదు చేస్తున్నట్టు తెలంగాణ వైద్య మండలి సభ్యులు డాక్టర్ జి శ్రీకాంత్ వర్మ ,డాక్టర్ రవికుమార్. డాక్టర్ శేషుమాదవ్ తెలిపారు. బుధవారం నల్లగొండలోని ఐఎంఏ హాల్లో మీడియాతో వారు మాట్లాడుతూ...నల్లగొండ చండూరు మునుగోడు సూర్యాపేటలలో ఎటువంటి విద్యార్హత లేకుండా ఎంబీబీఎస్ వైద్యుల స్థాయిలో ఆర్ఎంపీ, పీఎంపీ అని బోర్డులు పెట్టుకొని స్థాయికి మించి, పరిధి దాటి వైద్యం చేస్తున్న 55 మంది నకిలీ వైద్యులపై ఎన్ఎంసి చట్టం 34,54 ప్రకారం కేసులు నమోదు చేయనున్నామని వారు తెలిపారు. వీరందరు ఎటువంటి విద్యార్హత లేకుండా విచ్చలవిడిగా యాంటిబయోటిక్, స్టెరాయిడ్ ఇంజక్షన్, కొన్ని సెంటర్లలో గర్భ విచ్ఛిత్తి టాబ్లెట్స్, గడువు దాటిన టాబ్లెట్లు, నాట్‌ఫర్ సేల్ టాబ్లెట్లు విపరీతంగా వాడుతున్నారని, ఆపరేషన్ థియేటర్స్, ఏర్పాటుచేసి రహస్య గర్భవిచ్ఛిత్తి సంబంధిత పరికారాలతో వైద్యం చేస్తున్నట్లు తెలిపారు. తనిఖీల సమాచారం అందుకొని కొందరు ప్రథమ చికిత్స కేంద్రం ఆర్ఎంపీ, పీఎంపీ, నకిలీ వైద్యులు ఆస్పత్రులకు తాళం వేసి పరారు అయ్యారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వైద్య మండలి ఉపాధ్యక్షులు డా జి శ్రీనివాస్, లీగల్, ఆంటీ క్వాకరీ బృందం సభ్యులు డా శేషు మాధవ్, ఎఫ్ఎంజి చైర్మెన్ డా శ్రీకాంత్, పబ్లిక్ రిలేషన్ కమిటీ చైర్మెన్ డా నరేష్ కుమార్, ఫైనాన్స్ కమిటీ చైర్మెన్‌డా రవి కుమార్, ఈసీ మెంబర్స్ డా విష్ణు, డా ఇమ్రాన్ అలీ, కోపరేటవ్ సభ్యులు డా రాజీవ్ నాయక్, హెచ్‌ఆర్‌డి నాయకులు డా సంతోష్ రెడ్డి, రాష్ట్ర నాయకులు డా పుల్లారావు, జిల్లా ప్రెసిడెంట్ డాక్టర్ అనిత రాణి తదితరులు పాల్గొన్నారు

తీన్మార్ మల్లన్న గెలుపొందడం ఖాయం

- డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



నల్లగొండ,ఖమ్మం,వరంగల్ పట్టబద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న మొదటి ప్రాధాన్యత ఓట్లతోనే అత్యధిక మెజార్టీతో గెలుపొందడం ఖాయమని డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ ధీమా వ్యక్తం చేశారు. బుధవారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డితో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్రాడ్యుయేట్ ఓటర్లంతా మల్లన్నకు అండగా నిలిచారన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటేసిన గ్రాడ్యుయేట్ ఓటర్లందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్సీగా పోటీ చేసిన తీన్మార్ మల్లన్నను ఓడించడానికి బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నేతలు అనేక కుట్రలు, కుతంత్రాలు పన్నారని విమర్శించారు. ఓటమి భయంతో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి నోటికొచ్చినట్లుగా మాట్లాడుతున్నాడన్నారు. ఎంపీ, ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల తర్వాత బీఆర్ఎస్ పార్టీ కనుమరుగు కావడం ఖాయమని అన్నారు. జగదీష్ రెడ్డి వేరే పార్టీని వెతుక్కోవడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు పోలే జయకుమార్, కేవీఆర్ యువసేన జిల్లా అధ్యక్షుడు మామిడి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



విత్తన కొనుగోలు జాగ్రత్తలపై అవగాహన

నవతెలంగాణ-పెద్దవూర

రైతులు విత్తనకొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై వ్యవసాయ విస్తరణ అధికారి కత్తి సీతార బుధవారం చలకుర్తి గ్రామంలో అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు విత్తనాలను లైసెన్స్ ఉన్న డీలర్ వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేసుకోవాలన్నారు. విత్తనాలు కొనుగోలు చేసే ముందు విత్తన సంచి మీద కంపెనీ పేరు,విత్తనరకం, బ్యాచ్ నెంబర్,లాట్ నెంబర్,రేటు ఉన్నదో పరిశీలించాలన్నారు. విత్తనం కొనుగోలు చేశాక రైతు తప్పకుండా బిల్ రశీదు తీసుకోవాలన్నారు. అది పంట కాలం అయిపోయే వరకు భద్రపరుచుకోవాలనిసూచించారు. వరిలో వెలుజలే పద్ధతితో సాగు చేయడం వల్ల కూలీల కొరతను అధిగమించి పెట్టుబడి తగ్గించవచ్చునన్నారు. డ్రం సీడర్ పద్ధతిలో వరి నాట్లు వేయాలని సూచించారు. వరి కంపోస్ట్ లాంటి సేంద్రియ పద్ధతులు ఉపయోగించి ఎరువులు తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తుమ్మల పల్లి లలిత వెంకట్ రెడ్డి,ఎంపీటీసి గోదాల నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

రేపు ఉద్యోగ విరమణ అభినందన సభ

నవతెలంగాణ-నల్లగొండటౌన్

ఈనెల 31న నల్లగొండ పట్టణంలోని ఎస్‌బీఆర్ ఫంక్షన్ హాల్‌లో నల్లగొండ జిల్లా పూర్వ రాష్ట్ర కౌన్సిల్ జే.వెంకట్ రాములు ఉద్యోగ విరమణ పొందుతున్న సందర్భంగా డీటీఎఫ్ ఆధ్వర్యంలో అభినందన సభ నిర్వహిస్తున్నట్లు డీటీఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎండి 'సర్షిత్ మియా, పి వెంకులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అభినందన సభకు అఖిల భారత విద్యా హక్కు వేదిక ప్రెసిడియా సభ్యులు జి.ఆర్ గోపాల్, వీక్షణం ఎడిటర్ ఎల్ వేణుగోపాల్, హాజరవుతున్నట్టు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమానికి ఉపాధ్యాయులు బంధుమిత్రులు అధిక సంఖ్యలో హాజరు కోరారు.

రైతులకు అవగాహన సదస్సులు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

మండలంలోని వనిపాకల,గుండ్రంపల్లి, తాళ్ల వెల్లంల, పిట్టంపల్లి గ్రామాల్లో బుధవారం వ్యవసాయ విస్తరణ అధికారులు ,మండల వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు పర్యటించి రైతులకు అవగాహన కల్పించారు. పత్తి విత్తనాలు కొనుగోలు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులను చైతన్య పరచే అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు ,వీణ కుమారి , మోహిన్ , మనీషా , వికాస్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
గురువారం | మే 30, 2024 | www.navatelangana.com

లండన్‌లో మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

వ్యక్తిగత పర్యటన నిమిత్తం లండన్‌కు వెళ్లిన జగదీష్‌రెడ్డికి ఎన్నారై బీఆర్ఎస్ శాఖ ఉపాధ్యక్షులు నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. వారి వెంట అధికార ప్రతినిధులు రవి, రేటినేని రవి, పులుసు ప్రదీప్, లండన్ ఇన్‌చార్జీ బుడగం సురేష్, కోశాధికారి గొట్టిముక్కుల సతీశ్, సెక్రటరీ చిలుముల సత్య, ముఖ్య సభ్యులు మామిడాల ప్రశాంత్, భువనగిరి నవీన్‌లు ఉన్నారు.

'ఎస్పీ సూర్యాపేట' పేరుమీద నకిలీ ఫేస్‌బుక్ ప్రొఫైల్

- ఎవ్వరూ స్పందించవద్దు, డబ్బులు పంపవద్దు: ఎస్పీ రాహుల్ హెగ్డే

నవతెలంగాణ-సూర్యాపేట

ఎస్పీ సూర్యాపేట పేరుమీద నకిలీ ఫేస్‌బుక్ ప్రొఫైల్ క్రియేట్ అయిందని దీనిపై ఎవ్వరూ స్పందించవద్దని, డబ్బులు పంపవద్దని ఎస్పీ రాహుల్ హెగ్డే బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ఫేస్‌బుక్ నుండి ఎవరైనా నంబర్ అడిగినా, డబ్బులు అడిగినా ఇవ్వవద్దని పేర్కొన్నారు. ఎస్పీ సూర్యాపేట ఫేస్ బుక్ ప్రొఫైల్‌ను పోలిన రెండు నకిలీ ఫేస్ బుక్ ప్రొఫైల్స్‌ను సైబర్ నేరగాళ్లు క్రియేట్ చేశారని తెలిపారు. వాటి నుండి వచ్చే మెసేజ్‌లకు, రిక్వెస్ట్‌లకు స్పందించవద్దని, వ్యక్తిగత వివరాలు చెప్పవద్దని డబ్బులు పంపించవద్దని విజ్ఞప్తి చేశారు. ఫేక్ ప్రొఫైల్స్ క్రియేట్ చేసిన వారిని గుర్తించి కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

ఉపాధి హామీ చట్ట పరిరక్షణకు జూన్ 10న రాష్ట్ర సదస్సు

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి. నాగయ్య



నవతెలంగాణ-సూర్యాపేట

గ్రామీణ ఉపాధి హామీ చట్టం రక్షణకు, చట్టం అమలు సవాళ్లు అనే అంశంపై జూన్ 10న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్‌లో జరిగిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. అనేక పోరాటాల ఫలితంగా వచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని బీజేపీ అధికారంలోకి వచ్చిన ఈ పదేండ్ల కాలంలో కూలీల హక్కులను హరించి చట్టాన్ని ఎత్తివేయాలని కుట్రను చేస్తున్నదని ఆరోపించారు. కూలీల డిమాండ్‌కు అనుగుణంగా పనులు కల్పించడం లేదని, తక్కువ మందికి పని కల్పిస్తున్నారని పేర్కొన్నారు. ఈ వారం పని కల్పించిన గ్రూపుకు తర్వాత వారంలో పని కలిపిస్తున్నారని గ్రామంలో 20 పనులు మాత్రమే చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం చెప్పడం చాలా దారుణం అని ధ్వజమెత్తారు. ఈ సంవత్సరము అదనంగా రూ.28 కూలి పెంచి కూలీలపై పని భారము రెండింతలు పెంచిందని విమర్శించారు. ఎనిమిది గంటలు పని చేయాలని రెండు పూటలు ఫొటోలు దిగాలని టార్గెట్ అనుగుణంగా పనిచేస్తేనే 300 రూపాయలు ఇస్తామని కఠినమైన కొత్త నిబంధనలతో కూలీల శ్రమ దోపిడికి ప్రభుత్వము పూనుకుందని విమర్శించారు. పనిముట్లు పలుగు, పారా, తట్టలు ఇవ్వాలని కోరుతూ నిర్వహిస్తున్న రాష్ట్ర సదస్సులో జాతీయ ఉపాధిహామీ కార్మికులు, వ్యవసాయ కూలీలు, ఉపాధిలో పనిచేస్తున్న సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా గ్రామీణ అభివృద్ధి, పంచాయితీ రాజ్ శాఖ మంత్రి సీతక్క, సంఘం జాతీయ నాయకులు రాజ్యసభ సభ్యులు శివదాసన్, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్, వివిధ జిల్లాల ముఖ్య నాయకులు పాల్గొంటున్నారని ఆయన తెలిపారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టి పల్లి సైదులు, రాష్ట్ర కమిటీ సభ్యులు పులుసు సత్యం, జిల్లా ఆఫీస్ బేరర్స్ నరసాని వెంకటేశ్వర్లు, బెల్లంకొండ వెంకటేశ్వర్లు,షేక్ పఠాన్ మహబూబ్ అలీ, కడెం కుమార్, మిట్టపల్లి లక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు గుంజ వెంకటేశ్వర్లు,వనం సోమయ్య, కొల్లూరు బాబు, లింగయ్య, కిరణ్ పాల్గొన్నారు.



చెరువును తలపిస్తున్న వెంపటి 9వ వార్డ్

- మురుగు కాలువలు లేక ఇండ్లముందు నిలుస్తున్న మురుగునీరు

నవతెలంగాణ-తుంగతుర్తి

సాధారణంగా వర్షాకాలంలో గ్రామాలలో రోడ్లపై నీరు నిలిచిపోవడం సర్వసాధారణం, కానీ మండల పరిధిలోని వెంపటి గ్రామంలోని తొమ్మిదో వార్డులో భారీ ఎండలున్న మే నెలలో సైతం బురదమయంగా మారడం విస్మయానికి గురి చేస్తోంది. కాలనీ ఏర్పడి దశాబ్దాలవుతున్నా ఇంతవరకు పూర్తిస్థాయిలో అభివృద్ధికి నోచుకోలేదు. వర్షాలు కురిసిన ప్రతిసారి ముంపు సమస్యలు చుట్టూ ముడుతున్నాయి. ఇండ్ల ముందు నీరు నిలిచి చెరువును తలపిస్తోంది. మురుగు కాలువలు లేక నీరు పారే మార్గం లేక ఇండ్ల ముందే నిలుస్తోంది. దీంతో రోజుల తరబడి నిలిచిన నీటి వల్ల భరింపరాని కంపు, దోమలు, రాత్రిపూట విష సర్పాల సంచారం కూడా అధికంగానే ఉంది. చాలామంది ఇళ్లలో నుంచి బయటకు రాలేని పరిస్థితి నెలకొంది. గత 15 సంవత్సరాల క్రితం సీపీఐ(ఎం) జెడ్పిటిసి మూరగండ్ల లక్ష్మయ్య సీసీ రోడ్డు పోయడం జరిగిందని నాటినుండి నేటి వరకు సైడ్ కాలువలు లేక కాలనీ చెరువును తలపిస్తుందని అంటున్నారు. చిరుజల్లులకే చిత్తడిగా మారి అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి నెలకొంటుందని, అధికారులకు ప్రజాప్రతినిధులకు ఎన్ని సార్లు చెప్పినా ప్రయోజనం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా డ్రెయినేజీ ఏర్పాటు చేసి నీరు నిల్వఉండకుండా చూడాలని గ్రామ ప్రజల తరఫున పత్రికా ముఖంగా విన్నవించుకుంటున్నానని దేశబోయిన హరీష్ యాదవ్ తెలిపారు.



గుప్త నిధుల కోసం ఇంట్లో క్షుద్రపూజలు

- ఐదుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు
- క్షుద్రపూజల్లో ఓ మైనర్(బాలిక) ఉన్నట్టు గుర్తింపు

నవతెలంగాణ-కోదాడరూరల్

గుప్త నిధుల కోసం ఓ ఇంట్లో క్షుద్ర పూజలు చేస్తున్న వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్న ఘటన అనంతగిరి మండలం, అమీనాబాద్‌లో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పద్మ అనే మహిళ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండగా.. ఆమెతో దుండగులు పూజలు చేస్తే ఆరోగ్య సమస్యలు పోవడంతో పాటు గుప్త నిధులు లభిస్తాయని మాయమాటలతో నమ్మబలికారు. సదురు మహిళ ఒప్పుకోవడంతో రాత్రి పాడుబడిన ఇంట్లో పెద్ద గొయ్యిని తవ్వి అందులో బొమ్మను ఉంచి పూజలు నిర్వహించారు. ఇంట్లో నుంచి పెద్ద శబ్దాలు వస్తుండటంతో స్థానికులు అనుమానంతో పోలీసులకు సమాచారం అందించారు. దాడులు నిర్వహించిన పోలీసులు పూజలను అడ్డుకుని పద్మతో సహా ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. పూజల్లో ఓ మైనర్ బాలిక కూడా పాల్గొన్నట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ ఘటనతో చుట్టుపక్కల స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ఈ ఘటనపై కేసు దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

గీత కార్మికుడు మృతి

నవతెలంగాణ-తుంగతుర్తి



ఈ నెల 25న ఓ గీత కార్మికుడు తాటి చెట్టు ఎక్కి ప్రమాదవశాత్తు జారి కింద పడడంతో తీవ్ర గాయాలై హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందిన ఘటన మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. వివరాల్లోకెళితే.. గొట్టిపర్తి గ్రామానికి చెందిన మల్లికార్జున్ గౌడ్ అలియాస్ బాలగాని మల్లయ్య(45) ఈ నెల 25న తాటి చెట్టు ఎక్కి ప్రమాదవశాత్తు జారి కిందపడి తీవ్ర గాయాలు అయ్యాయి. మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాదులోని ఓ ఆసుపత్రికి తరలించారు. ఈ క్రమంలో ఆయన చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మరణించాడు. మృతుడికి భార్యతో పాటు ఒక కుమారుడు ఉన్నాడు.

టీచర్ల బదిలీలపై షెడ్యూల్ విడుదల చేయాలి

- టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ రామనరసయ్య



నవతెలంగాణ-కోదాడరూరల్

టీచర్ల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ వెంటనే విడుదల చేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ రామ నరసయ్య అన్నారు. బుధవారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో టీపీటీఎఫ్ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవ కార్యక్రమం డివిజన్ బాధ్యులు బడుగుల సైదులు అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ రామ నర్సయ్య మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికలు, గ్రాడ్యుయేట్ ఉపఎన్నిక ముగిసినందున ఎన్నికల కమిషన్ అనుమతితో ఎన్నికల ప్రవర్తనా నియమావళికి సడలింపు తీసుకుని ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని తొమ్మిదేండ్లుగా పదోన్నతులు, ఆరేండ్లుగా బదిలీలు లేక ఉపాధ్యాయులకు, విద్యార్థులకు తీరని నష్టం జరుగుతున్నదన్నారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి బిక్షం మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా టీపీటీఎఫ్ తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయ, విద్యారంగా సమస్యల పరిష్కారక కోసం నిరంతరం పోరాటం చేస్తున్నదన్నారు. కామన్ స్కూలు స్థాపననే లక్ష్యంగా పనిచేస్తుందని తెలియజేశారు. శాస్త్రీయ విద్యా విధానం, రాష్ట్రంలో ఉన్న పిల్లలందరికీ ఒకే రకమైన నాణ్యమైన విద్య అందేలా, ప్రభుత్వ ఆధీనంలోనే విద్య కొనసాగాలని పోరాడుతున్న సంస్థ తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ అని తెలిపారు. ప్రతి పాఠశాలకు ఒక సర్వీస్ పర్సన్‌ను నియమించి పాఠశాలల పారిశుధ్య నిర్వహణ జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు.ఆ సంఘ పతాక ఆవిష్కరణ సీనియర్ నాయకురాలు పద్మావతిచే టీపీటీఎఫ్ జెండా ను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో మే నెలలో పదవీ విరమణ చేయనున్న సిహెచ్ పద్మావతి, టీపీటీఎఫ్ ఉపాధ్యక్షులు హనుమంతరావు, సీనియర్ నాయకులు పోటు నరసింహారావు, స్వామి, జే ఆర్ కే మూర్తి, దుర్గాప్రసాద్, కొల్లు శ్రీనివాస్, నందిపాటి సుధాకర్, ఉమామహేశ్వరరావు, పొదిల్ల కృష్ణయ్య, రామినేని సతీష్, తదితరులు పాల్గొన్నారు.



సర్పంచికి కన్నీటి వీడ్కోలు

నవతెలంగాణ-మోతె



మాజీ సర్పంచి దాచేపల్లి కర్ణసాగర్ రెడ్డి(58)కి ప్రజలు కన్నీటి వీడ్కోలు పలికారు. మండల పరిధిలోని బురకచర్ల గ్రామంలో గత కొంతకాలంగా కర్ణసాగర్ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందారు. సీపీఐ(ఎం)లో ఉంటూ గత ఎన్నికల్లో బీఆర్ఎస్‌లో చేరి సీపీఐ(ఎం) పొత్తుతో భారీ మెజార్టీతో గెలిచారు. గ్రామంలో అభివృద్ధి జరిగిందంటే ఆయన పాలనలోనే చక్కగా జరిగిందని ప్రజలు నెమరు వేసుకుంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మృతదేహాన్ని పలువురు సందర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని వ్యక్తపరుస్తూ నివాళులర్పించారు. ఈ అంతిమయాత్రలో ప్రజలు ఆటపాటలతో తమ నాయకునికి కడసారివీడ్కోలు పలికారు. ఈ అంతిమయాత్రలో ఉపసర్పంచి కొండ ప్రకాష్ సీపీఐ(ఎం) మాజీ మండల కార్యదర్శిలు ఉప్పునూతల నరసయ్య పొడపంగి ఎలమంచి మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు జేరిపోతుల మారయ్య, మాజీ సర్పంచులు గుగులోతు గట్టోజి, కొండ రేణుక వెంకన్న ఎంపీడీవో హరి సింగ్ నాయక్, గ్రామ కార్యదర్శి కవిత, మరియమ్మ లక్ష్మమ్మ, బంధువులు పాల్గొన్నారు.

రాష్ట్రావిర్భావ వేడుకల్లో జర్నలిస్టులను గుర్తించాలి

- తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి



నవతెలంగాణ-సూర్యాపేట

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో ప్రధాన పాత్ర పోషించిన జర్నలిస్టులను తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో గుర్తించాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి బుధవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు ప్రత్యేక రాష్ట్రం కోసం చేసిన ఉద్యమాలను ప్రపంచ నలుమూలలకు తెలిసేలా చేసింది జర్నలిస్టులు మాత్రమే అని పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, వ్యాపారస్తులు, కవులు, కళాకారులు, రచయితలు ఇలా సబ్బండ వర్గాల వారు చేసిన ఉద్యమాలను చూసి నాటి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించడం దాని వెనుక ముమ్మాటికి జర్నలిస్టుల పాత్ర ఉందని తెలిపారు. రాష్ట్రంలో అన్ని జర్నలిస్టు సంఘాల వారు ప్రత్యక్ష పరోక్ష ఉద్యమాలలో పాల్గొని రాష్ట్రం సిద్ధించడానికి ప్రధాన కారకులైన విషయాన్ని ప్రస్తుత ప్రభుత్వాలు మర్చిపోవద్దని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలైనా రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో పాల్గొన్న జర్నలిస్టుల బతుకులు మాత్రం ఏమీ మారలేదని పేర్కొన్నారు.

నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవు

- మెడికల్ క్లినిక్‌లలో తెలంగాణ మెడికల్ కౌన్సిల్ అధికారుల దాడులు



నవతెలంగాణ-సూర్యాపేట

అనుమతులు లేకుండా నిబంధనలు పాటించకుండా ప్రజారోగ్యానికి నష్టం కలిగించే మెడికల్ క్లినిక్‌లపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలంగాణ మెడికల్ కౌన్సిల్ సభ్యులు, లీగల్ అండ్ యాంటీ క్వకరి మెంబర్ డాక్టర్ ఎం.శేషు మాధవ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న పలు మెడికల్ క్లినిక్‌లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని నేషనల్ మెడికల్ కౌన్సిల్ ఆదేశాల మేరకు తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి విద్యార్హతలు లేకుండా ఫస్ట్ ఏయిడ్ సెంటర్లను మెడికల్ క్లినిక్లుగా మార్చి ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని మోతాదుకు మించి యాంటీబయటిక్స్, స్టెరాయిడ్స్ ఇస్తున్నట్లు తెలుస్తుందన్నారు. దీంతో ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడడంతో కిడ్నీ సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. నిబంధనలకు విరుద్ధంగా మెడికల్ క్లినికులు నిర్వహించే వారిపై 34, 54 ఎన్ఎంసి యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేయడంతో పాటు నేషనల్ మెడికల్ కౌన్సిల్ ఆదేశాల మేరకు లక్ష నుంచి రూ.5 లక్షల వరకు జరిమానా, సంవత్సరం పాటు జైలు శిక్ష విధించడం జరుగుతుందన్నారు. ప్రజలు సమీపంలోని ప్రభుత్వ వైద్యశాలలో కానీ, ఎంబిబిఎస్ చదివిన వైద్యుల వద్ద కానీ చికిత్స చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పబ్లిక్ రిలేషన్ కమిటీ చైర్మన్ డాక్టర్ వి.నరేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఆటా సభలకు హాజరైన పటేల్ రమేష్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ఆటా) ఆధ్వర్యంలో జూన్ 7, 8, 9 తేదీల్లో అమెరికాలో జరగనున్న 18వ ఆటా సభలకు తెలంగాణ ప్రభుత్వం తరఫున టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ముఖ్యఅతిథిగా వెళ్లారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్‌లో జిల్లాకు చెందిన కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు రమేష్ రెడ్డి కుటుంబానికి ఘనంగా సెండ్ ఆఫ్ చెప్పి శుభాకాంక్షలు తెలియజేశారు.

నకిలీ విత్తనాలు సరఫరా జరగకుండా చూడాలి

- గతంలో అక్రమాలకు పాల్పడ్డవారిపై నిఘా ఉంచాలి
- రైతులు అప్రమత్తంగా ఉండాలి
- అవగాహనా కార్యక్రమాలతో రైతులను చైతన్య పరచాలి
- టాస్క్ ఫోర్స్ బృందాలు ఏర్పాటు : ఎస్పీ రాహుల్ హెగ్డే



నవతెలంగాణ-సూర్యాపేట

నకిలీ విత్తనాలు నివారణ అంశంపై నకిలీ విత్తనాల వల్ల రైతులు, వ్యవసాయం నష్టపోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. నకిలీ విత్తనాల నివారణ అంశంపై బుధవారం స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన అధికారుల సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు. తనిఖీలు నిర్వహిస్తూ నకిలీ విత్తనాలు గుర్తించి సీజ్ చేయాలని పేర్కొన్నారు. నకిలీ విత్తనాల వల్ల జిల్లాలో ఒక్క రైతు కూడా నష్టపోవద్దన్నారు. జిల్లాలో డీఎస్పీల అధ్వర్యంలో వ్యవసాయ అధికారులతో కలిసి టాస్క్ ఫోర్స్ బృందాలు ఏర్పాటు చేశామన్నారు. విత్తన వ్యాపార డీలర్స్ బాధ్యతగా మంచి నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నకిలీ విత్తనాల నివారణకు కట్టుబడి ఉన్నందున, రైతులకు నష్టం జరగకుండా అండగా ఉండాలని ఆదేశించారు. పోలీసు, వ్యవసాయ శాఖ అధికారులతో మండల, సర్కిల్, జిల్లా స్థాయి అధికారులు సమన్వయంతో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి నకిలీ విత్తనాలు ముందాగానే గుర్తిస్తాం అన్నారు. ఆంధ్రా రాష్ట్రానికి ముఖ్య సరిహద్దుగా జిల్లా ఉన్నదని, కృష్ణ పట్టి వెంట నకిలీ విత్తనాలు ఎక్కువగా సరఫరా అయ్యే అవకాశం ఉన్నదని తెలిపారు. నకిలీ విత్తనాల సరఫరా అనేది ఇక్కడ క్లిష్టమైన సమస్య అని పేర్కొన్నారు. సరిహద్దులలో పటిష్టమైన నిఘాతో నకిలీ విత్తనాలు నివారించాలని ఎస్పీ సూచించారు. జిల్లాలో పత్తి, మిర్చి పండించే రైతులు ఎక్కువగా ఉంటారని కావున వారితో సమావేశాలు నిర్వహించి చైతన్య పరచాలన్నారు. గతంలో నకిలీ విత్తనాల కేసుల్లో సంబంధం ఉన్నవారి పై నిఘా ఉంచాలని కోరారు. అదేవిధంగా సస్పెక్ట్ సీట్స్ నమోదు చేస్తాం అన్నారు. అన్ని గ్రామాల్లో వ్యవసాయ శాఖ, పోలీసు అధికారుల ఫోన్ నంబర్లు తెలిసే విధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు. లేబుళ్లు, ప్యాకింగ్ లేని విత్తనాలు కొనుగోలు చేయవద్దన్నారు. తక్కువ ధరకు వస్తున్నాయని బ్రోకర్ల వద్ద విత్తనాలు కొనుగోలు చేయవద్దని, ప్రభుత్వ గుర్తింపు పొందిన డీలర్స్ నుండి విత్తనాలు కొనుగోలు చేస్తే మంచిదన్నారు. వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ నకిలీ విత్తనాల నివారణ కోసం కలిసి పని చేయాలని కోరారు. తనిఖీలు చేసే సమయంలో పరిశీలించాల్సిన రికార్డ్స్, సర్టిఫికెట్స్, లేబుల్, కంపెనీ వివరాలు, అనుమతి స్టాండర్డ్స్, మొదలగు వాటి గురించి పోలీసు అధికారులకు వివరించారు.ఈ సమావేశంలో అధనపు ఎస్పీ నాగేశ్వర రావు, ట్రైనీ ఐపిఎస్ అధికారి రాజేష్ మీనా, ఉద్యానవన శాఖ అధికారి నాగయ్య,డిఎస్పీ లు రవి, శ్రీధర్ రెడ్డి, టాస్క్ ఫోర్స్ డిఎస్పీ మట్టయ్య, సైబర్ సెక్యూరిటీ డిఎస్పీ శ్రీనివాసరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వీర రాఘవులు, సిఐలు, యసైలు, మండల వ్యవసాయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
గురువారం | మే 30, 2024 | www.navatelangana.com

సుజాత చిత్రపటానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు మున్సిపల్‌లోని బహదూర్‌పేట మాజీ సర్పంచ్ జంపాల దశరథ భార్య సుజాత దశదిన కర్మ కార్యక్రమాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ,ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ హాజరై చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు.నివాళులర్పించిన వారిలో మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య, పుట్ట మల్లేశ్‌గౌడ్, మాజీ ఎంపీపీ బబ్బురి రవీంద్రనాథ్‌గౌడ్, మార్కెట్‌కమిటీ మాజీ చైర్మెన్ జూకంటి రవీందర్, ఆడపు బాలస్వామి, పాశికంటి శ్రీనివాస్,కర్రె అశోక్, రాంగోపాల్‌రెడ్డి, కౌన్సిలర్ రాయపురం నర్సింహులు,బేతిరాములు, గాదెపాక నాగరాజు, బీస కృష్ణంరాజు,కుండేసంపత్, దయ్యాల సంపత్ తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేసిన ఎడ్ల మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండలంలోని వెల్లంకి గ్రామంలో నివసిస్తున్న తిరందసు కమలమ్మ అనారోగ్యంతో గురువారం మృతి చెందడంతో గ్రామ మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి దహన సంస్కారాల కోసం సమకూర్చిన రూ.5వేల ఆర్థిక సాయాన్ని తండ్రి ఎడ్ల సుద ర్శన్‌రెడ్డి మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు పున్న వెంకటేశం, పిట్టా మహేందర్‌రెడ్డి, వరికుప్పల భాస్కర్, మేకల నరేష్, తాటిపాముల లింగస్వామి తదితరులున్నారు.





రైతాంగ సమస్యలు పరిష్కరించాలని ధర్నా

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, వారి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో ఆలేరు మండలకేంద్రంలో బుధవారం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా ధర్నా నిర్వహించారు. రైతాంగం పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల భిక్షపతి మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ ప్రారంభమైనందున రైతులకు సరిపడా విత్తనాలను సబ్సిడీపై ప్రభుత్వమే అందించాలని కోరారు. ఎరువులను కూడా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఫర్టిలైజర్ షాపులలో నకిలీ విత్తనాల బెడద అరికట్టి రైతులను కాపాడాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా జూన్‌లో రైతు రుణాలను మాఫీ చేసి, కొత్త రుణాలను అందించాలని డిమాండ్ చేశారు. పంటలకు సమగ్రబీమా వర్తింపజేయాలని కోరారు.రైతుబంధును విడుదల చేసి రైతులకు ఇవ్వాలని కోరారు. వ్యవసాయ పరికరాలను 75శాతం సబ్సిడీపై అందించాలని, పంటల ప్రణాళికను తయారుచేసి ముందుగానే మద్దతు ధరను బోనస్ ప్రకటించాలని, కనీస మద్దతు ధర రైతు రుణ విముక్తి చట్టాలను పార్లమెంట్‌లో ఆమోదించాలని డిమాండ్ చేశారు.అంతకుముందు ఆర్ఐ చారికి వినతిపత్రం అందజేశారు.ఈ ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మామిడాల సోమయ్య, కళ్లెపు అడివయ్య,ఇక్కిరి సహదేవ్,అన్‌రెడ్డి బాల్‌రెడ్డి, దొంతిరి అంజిరెడ్డి,చిరబోయిన బాలయ్య, మారుజోడు సిద్దేశ్వర్, పంజాలమురళి, మాలోతుమోతిలాల్, ఇక్కిరిసిద్ధులు,ఎర్రంబెల్లి ఐలయ్య, ఎలగందులసిద్ధులు, గడ్డం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



బీరప్ప కామరాతి కల్యాణంలో సింగిల్ విండో చైర్మెన్ ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలకేంద్రంలో బీరప్ప కామరాతి దేవి కల్యాణమహోత్సవంలో కీసర సింగిల్‌విండో చైర్మెన్ రామిడి ప్రభాకర్‌రెడ్డి పాల్గొని బుధవారం మల్లన్న స్వామి,బీరప్ప స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన్ను ఆలయ నిర్వాహకులు, కులబంధువులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మెన్ బాలనర్సయ్య, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



'దైవచింతనతో మానసిక ప్రశాంతత'

నవతెలంగాణ-చౌటుప్పల్

దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని మున్సిపల్‌చైర్మెన్ వెన్‌రెడ్డిరాజు అన్నారు.బుధవారం చౌటుప్పల్‌పట్టణకేంద్రంలోని పాటిమీది ఆంజనేయస్వామి దేవస్థానంలో జూన్ 1న నిర్వహించనున్న హనుమాన్ జయంతి ఉత్సవాల కరపత్రాలను దేవాలయకమిటీ సభ్యులతో కలిసి ఆయన విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ బత్తుల శ్రీశైలంగౌడ్, దేవాలయకమిటీ అధ్యక్ష, కార్యదర్శులు సందగల్ల నాగరాజుగౌడ్, ఉడుగు రమేశ్‌గౌడ్, కౌన్సిలర్ సందగల్ల విజయసతీశ్‌గౌడ్, నాయకులు మొగుదాల రమేశ్‌గౌడ్, తాడూరి పరమేశ్, తొర్పునూరి నర్సింహాగౌడ్, బొబ్బిళ్ల రాజేందర్, కాసుల వెంకటేశం, దేపరాజు, చెరుకు లింగస్వామి, వర్కాలరవిగౌడ్, ఎర్రోజు యజ్ఞమచారి, సిలివేరు శ్రీశైలం, మునుకుంట్ల శేఖర్‌గౌడ్, చెవగోనిమహేశ్, పబ్బు శ్రీకాంత్‌గౌడ్, నందగిరిసాయి, ఆలయప్రధానార్చకులు పెద్దిసుధాకర్‌శర్మ పాల్గొన్నారు.



చుక్క ముత్తయ్యకు ఘననివాళులు

నవతెలంగాణ-అడ్డగూడూరు

మండలకేంద్రంలో సీపీఐ టౌన్ కార్యదర్శి చుక్క ముత్తయ్య బుధవారం మరణించారు.విషయం తెలుసుకున్న సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు చుక్క ముత్తయ్య మృతదేహంపై ఎర్రజెండా కప్పి పూలమాలలేసి నివాళులర్పించారు.కుటుంబసభ్యులను ఓదార్చారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చుక్క ముత్తయ్య సీపీఐపార్టీలో, ప్రజానాట్యమండలి కళాజాతాలో చేసిన సేవలను గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు చేడే చంద్రయ్య, ఉప్పుల ముత్యాలు, మోత్కూర్ మండలకార్యదర్శి అన్నెపువెంకట్,టౌన్ కార్యదర్శి మల్లేశ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కౌన్సిల్ కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్, ఏఐవైఎఫ్ మోత్కూర్ మండలకార్యదర్శి శేఖర్‌రెడ్డి, సీపీఐ మండలనాయకులు నాగిరెడ్డి,సీపీఐ(ఎం) మండలకార్యదర్శి బుర్రు అనిల్ కుమార్,సీపీఐ(ఎం)నాయకులు వలంబట్ల శ్రీనివాసరావు, కాంగ్రెస్, బీజేపీ నాయకులు తదితరులు నివాళులర్పించారు.

గ్రామీణ పేదలకు వైద్యమందించడం ఎంతో ఆనందకరం

- ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మెన్ లక్ష్మీనర్సింహారెడ్డి

నవతెలంగాణ-రాజపేట

గ్రామీణ పేద వృద్ధులకు ఉచిత వైద్య సేవలు అందించడంలో ఎంతో సంతృప్తి ఉందని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మెన్ డాక్టర్ జి. లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు.బుధవారం మండలంలోని సైదాపురం గ్రామపంచాయతీ ఆవరణలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ సంచార వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల నుంచి పట్టణాలకు వెళ్లి వైద్యం చేయించుకోలేని వృద్ధులకు తమ శిబిరాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని తెలిపారు.వారికి ఉచితంగా అందించే పరీక్షలు, మందులు మరింత తోడ్పాటునందిస్తున్నాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రజలు ఇలాంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా డాక్టర్ చల్లా జయశ్రీ 86 మందికి ఉచితంగా పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా వైస్‌చైర్మెన్ రెడ్డి బాలాజీ,డివిజన్ అధ్యక్షుడు సద్ది వెంకటరెడ్డి,జిల్లా డైరెక్టర్లు కే.ప్రభాకర్‌రెడ్డి, హమీద్, ఎస్ఎన్.చారి, డివిజన్ డైరెక్టర్ రాంరెడ్డి, ఏఎన్ఎం డిపోలమ్మ,ఆశావర్కర్ ఎం.సుమతి, ప్రతినిధులు ఎస్పీ ఉపేందర్, స్పందన,బయ్యాని రాజు తదితరులు పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా సైదాపురం గ్రామ కమిటీ ఎన్నిక

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సైదాపురం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రెడ్‌క్రాస్ జిల్లా చైర్మెన్ డాక్టర్ జి. లక్ష్మీనర్సింహారెడ్డి ప్రకటించారు. చైర్మెన్‌గా మూలపాటి వెంకటేష్, వైస్‌చైర్మెన్‌గా గుండ నర్సింహ, కోశాధికారిగా సారాజి లక్ష్మయ్య, డైరెక్టర్లుగా పల్లె నరేందర్, మానుపాటి కృష్ణయ్య, బాలరాజు, భరత్‌కుమార్‌గౌడ్, డి.రామనర్సయ్య, టి.మల్లేశ్, బి.భాగ్యమ్మ సుమతిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



వికలాంగుల చట్టాలను అమలు చేయడంలో కేంద్రం విఫలం

- జూన్ 6న చౌటుప్పల్‌లో ఎన్‌పీఆర్‌డీ డివిజన్ మహాసభలు
- ఎన్‌పీఆర్డీ జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్



వికలాంగుల చట్టాలను అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం చెందిందని, నామినేటెడ్ పదవుల్లో వికలాంగులకు రిజర్వేషన్స్ సాధన కోసం ఉద్యమం చేస్తామని ఎన్‌పీఆర్డీ జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ అన్నారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక చౌటుప్పల్ డివిజన్ కమిటీ సమావేశం డివిజన్ అధ్యక్షులు తుంగ భూపాల్‌రెడ్డి అధ్యక్షతన చౌటుప్పల్ మండల కార్యాలయంలో బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం అమల్లోకి వచ్చి 8 ఏండ్లవుతున్నా పూర్తి స్థాయిలో అమలుకు నోచుకోవడం లేదన్నారు.చట్టం గుర్తించిన 21 రకాల వైకల్యాలకు ఎందుకు ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడం లేదని ప్రశ్నించారు. తీవ్ర వైకల్యం కలిగిన వికలాంగులకు ప్రత్యేక అలవెన్స్ ఇవ్వాలని చట్టంలో ఉందని పేర్కొన్నారు.దాన్ని అమలు చేయడం లేదన్నారు.మెంటల్ హెల్త్ కేర్ చట్టం 2017 ను వెంటనే అమలు చేసి ప్రతి జిల్లా కేంద్రంలో మానసిక వికలాంగుల కోసం ప్రత్యేక హోమ్స్ నిర్మించాలని డిమాండ్ చేశారు.నేషనల్ ట్రస్ట్ ప్రకారం ఆంటీజం, సెరిబ్రల్ పాల్సి,వైకల్యం కలిగిన వారికి ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు..2016 ఆర్‌పీడీ నేషనల్ ట్రస్ట్‌లకు చీఫ్ కమిషనర్లను నియమించకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు.2011నుండి వికలాంగుల పెన్షన్ కేవలం 300 రూపాయలే ఇస్తున్నారని, నిత్యావసర సరకుల ధరలు పెరుగుతున్న పెన్షన్ ఎందుకు పెంచడం లేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వరంగ సంస్థల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగులపై జరుగుతున్న వేధింపులు అరికట్టేందుకు ప్రత్యేక రక్షణచట్టం చేయాలని డిమాండ్ చేశారు.నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.రిజర్వేషన్స్ సాధన కోసం ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో చౌటుప్పల్ ఆర్డీవో డివిజన్ అధ్యక్షులు తుంగ భూపాల్‌రెడ్డి డివిజన్ కార్యదర్శి ఏర్పుల శివయ్య, జిల్లా నాయకులు బలుగూరి అంజయ్య,సంజీవ, శంకర్, బర్ల పార్వతి, ఎస్.నర్సిరెడ్డి, పల్లెర్ల శైలజ,యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.



ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

- జాయింట్ కలెక్టర్ బెన్‌షాలోమ్

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

మార్కెట్‌లో ఉన్న ధాన్యాన్ని వెంటనే తూకం వేయాలని,తూకం వేసిన ధాన్యపు బస్తాలను రైస్ మిల్లర్లకు తరలించాలని జాయింట్ కలెక్టర్ బెన్‌షాలోమ్ అన్నారు.బుధవారం మండలంలోని గౌస్‌కొండ, భీమనపల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలుకేంద్రాలను ఆయన పరిశీలించి మాట్లాడారు.కొనుగోలు కేంద్రాలలో ధాన్యంకొనుగోళ్లు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.లారీల కొరత లేకుండా త్వరగా దిగుమతి చేసే విధంగా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు.ధాన్యాన్ని వీలైనంత త్వరగా తూకం వేసి బస్తాల్లో మార్చాలని అధికారులను ఆదేశించారు.వర్షాకాలం ముంచుకొస్తున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలన్నారు.రైతులు అధైర్యపడొద్దని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డి, ఆర్ఐ వెంకట్‌రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికఅక్షరాస్యతపై అవగాహన

నవతెలంగాణ-బొమ్మలరామారం

గ్రామీణ ప్రజలందరూ బ్యాంకులందిస్తున్న సేవల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఐసీడీఎస్ సూపర్‌వైజరు ఎం.నాగమణి, ఆర్థిక అక్షరాస్యత కేంద్రం మండల కోఆర్డినేటర్ విశ్వనాథ్ అన్నారు.బుధవారం మండలంలోని తూంకుంట, రామలింగంపల్లిలో ఆర్థిక అక్షరాస్యతపై ప్రజలకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. తూంకుంట అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. పొదుపు, ప్రధానమంత్రి బీమా, సుకన్య సమృద్ధి యోజన లాంటి పథకాలన్ని బ్యాంకుల ద్వారా ప్రజలందరికీ చేరవేసే విధంగా ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు.సుకన్య సమృద్ధియోజన పథకంలో భాగంగా 10 ఏండ్లలోపు బాలికలకు పొదుపు ఖాతాలను ప్రారంభించి 100 శాతం సాధించిన మండలంగా బొమ్మలరామారాన్ని తీర్చిదిద్దాలన్నారు.రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్థిక చేకూర్పులో భాగంగా ఆర్థికఅక్షరాస్యతను ప్రజల్లో పెంపొందించడానికి ఆర్థికమోసాలను అరికట్టడానికి, ఆర్థికమోసాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్‌ఫర్మేషన్ (ఎస్ఎస్‌టీ) ఎన్జీవో సంస్థ ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించడానికి కృషి చేస్తున్నామన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని పూర్తి ఆర్థికఅక్షరాస్యతను సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కీసర సీఎఫ్ఎల్ భానుశ్రీ, అంగన్వాడీ టీచర్లు డి.నాగమణి, బాలమణి, సబిత, మహిళలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ శాఖలో బదిలీల్లో అవకతవకలు....?

- బదిలీల ప్రక్రియ పారదర్శకంగా జరగడం లేదు
- అధికారుల తీరు పట్ల విద్యుత్ ఉద్యోగుల్లో అసహనం

నవతెలంగాణ-భువనగిరి రూరల్

విద్యుత్ శాఖలో జరుగుతున్న బదిలీల్లో అవకతవకలు జరుగుతున్నాయని పలువురు విమర్శిస్తున్నారు.ఈ బదిలీల ప్రక్రియ విద్యుత్ శాఖలో అసిస్టెంట్ ఇంజనీర్ స్థాయి నుండి సూపరింటెండెంట్ ఇంజనీరింగ్ స్థాయి వరకు బదిలీలు చైర్మెన్, మేనేజింగ్ డైరెక్టర్ ఆధ్వర్యంలో జరుగుతాయి.అలాగే మండల విద్యుత్ అధికారులకు కంపెనీ స్థాయిలో బదిలీలు జరుగుతాయి. కానీ ఇక్కడ పరిస్థితులు మాత్రం అందుకు భిన్నంగా తయారయ్యాయి.యాదాద్రి జిల్లా కేంద్రంలో కొంతమంది ఇంజనీర్లు మాత్రం తమ పలుకుబడిని చూపిస్తూ కొన్నేండ్లుగా జిల్లాకు మాత్రమే పరిమితం అవుతున్నారు.ఇదే జిల్లాలో ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి కొంతమంది అసిస్టెంట్ ఇంజనీర్ ఒకరి స్థానంలో ఇంకొకరు బదిలీ అవుతూ అధికారుల దగ్గర తమ పలుకుబడిని చూపిస్తూ పదేండ్ల నుండి ఇదే జిల్లాలో కొనసాగుతున్నారు.గతంలో ఇంజనీర్ అధికారులే చైర్మెన్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఉండడం వల్ల వీరి పలుకుబడి నడిచినట్లు ఇప్పుడు ఐఏఎస్ అధికారులు ఉండడం వల్ల ఈసారైనా ఈ అధికారులకు యాదాద్రి జిల్లా నుండి వేరే దగ్గరికి ట్రాన్స్‌ఫర్ చేస్తారో ..లేదో చూడాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

పైసా పెట్టు పోస్టు కొట్టు

యాదాద్రి జిల్లా కేంద్రంలో గతంలో జరిగిన బదిలీలలో విద్యుత్ అధికారులు బాగా లావాదేవీలు చేశారని పలువురు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా జిల్లా కేంద్రంలో ఇంజనీర్ల బదిలీలు ఎలా ఉన్నాయంటే యాదగిరిగుట్ట అసిస్టెంట్ ఇంజనీరింగ్‌గా పని చేసిన అధికారి బొమ్మలరామారం మండలానికి,ఆలేరులో పనిచేసిన అధికారికి ఎం.తుర్కపల్లి మండలానికి,రాజాపేట అసిస్టెంట్ ఇంజనీర్‌గా పనిచేసిన అధికారి ఆలేరు మండలానికి,తుర్కపల్లి మండలాధికారిగా పనిచేసే ఇంజనీర్లు భువనగిరి డివిజన్ కార్యాలయనికి బదిలీ కాగా ఆత్మకూరు అసిస్టెంట్ ఇంజనీర్‌గా పనిచేసిన అధికారి వలిగొండ మండలానికి బదిలీలు అయ్యారు.ఈ విధంగా మార్చుకొని గత ప్రభుత్వంలో ఉన్న రాజకీయ నాయకులతో పలుకుబడిని ఉపయోగించి వీరు గత దశాబ్ద కాలం నుండి యాదాద్రి జిల్లాలోనే ట్రాన్స్‌ఫర్ కాకుండా జిల్లాకే పరిమితం అవుతున్నారు. కొంతమంది ఏఈలు వేరే దగ్గర నుండి వచ్చిన తిరిగి వెళ్ళిపోయారు.కానీ వీరు మాత్రం ఇదే జిల్లాలో పాతుకొనిపోయి ఉన్నారు.అదేవిధంగాక్రింది స్థాయి ఓఅండ్ఎం కార్మికులను కూడా పోయిన సంవత్సరం బదిలీలలో మండలం మార్చకుండా ఒకటే మండలంలో బదిలీ చేయకుండా పెట్టారు.తెలంగాణాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదాద్రి ఆలయ అభివృద్ధి అనంతరం పలు ప్రభుత్వఅధికారులు జిల్లాకు బదిలీల కోసం ఆపసోపాలు పడుతున్నారనే చర్చ బహిర్గతంగానే వినిపిస్తున్న నేపథ్యంలో జిల్లాలో విద్యుత్ శాఖలో వస్తున్న ఆరోపణలు వాటికి బలం చేకూర్చేలా ఉన్నాయి.మొత్తం మీద ఈసారైనా విద్యుత్ శాఖలో బదిలీలు పారదర్శకంగా జరిగితే బాగుంటుందని బదిలీలలో నష్టపోయిన విద్యుత్ ఉద్యోగులు అభిప్రాయపడుతున్నారు.



కాంగ్రెస్ సీనియర్ నాయకులు పుల్లారెడ్డి మృతి

నవతెలంగాణ-నూతనకల్

మండల పరిధిలోని ఎడవల్లి గ్రామ ఆవాస ప్రాంతమైన గుండ్ల సింగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూరెడ్డి పుల్లారెడ్డి బుధవారం మృతి చెందారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జెన్నారెడ్డి వివేక్ రెడ్డి తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డిలు మృతుని మృతదేహంపై కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి పుష్పగుచ్ఛ ఉంచి శ్రద్ధాంజలి ఘటించి మృతునికి సంతాపం తెలిపి కుటుంబ సభ్యులను ప్రగాఢ సానుభూతి తెలిపారు సంతాపం తెలిపిన వారిలో ఎంపీటీసీ పన్నాల రమా మల్లారెడ్డి కాంగ్రెస్ నాయకులు, మహేశ్వరం చంద్రశేఖర్ వెంకన్న కట్ల మల్లారెడ్డి చురుకంటి చంద్రారెడ్డి పగిళ్ల ఆశోక్ రెడ్డి, దరిపెల్లి వీరన్న జబ్బగాని గణేష్ పెళ్లి అశోక్ తదితరులు ఉ న్నారు.

టీజేయూ ఆలేరు మండలాధ్యక్షునిగా వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ఆలేరు మండలం అధ్యక్షులుగా చింతకింది వెంకటేశ్వర్లును ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మొహమ్మద్‌షాఫర్ బాబా ఆధ్వర్యంలో సభ్యుల సమక్షంలో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం నూతనంగా ఎన్నికైన మండల కమిటీకి జిల్లా అధ్యక్షులు శు భాకాంక్షలు తెలిపారు.ఉపాధ్యక్షులుగా వంగరి శివకుమార్, ప్రధాన కార్యదర్శిగా గంగదారి ప్రవీణ్ కుమార్, సహాయ కార్యదర్శిగా శనిగారం శ్రీనివాస్, కోశాధికారిగా చింతకింది కృష్ణ , కార్యవర్గ సభ్యులుగా నరేష్, అంబికా ఎన్నికయ్యారు.



రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

- మృతదేహంతో బంధువుల ధర్నా
- రోడ్డునపడ్డ కుటుంబం

నవతెలంగాణ-చింతపల్లి

ఆరు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న వ్యక్తి పరిస్థితి విషమించడంతో బుధవారం మృతిచెందాడు. దీంతో ఇంటిపెద్ద చనిపోవడంతో కుటుంబం రోడ్డు పడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ..చింతపల్లి మండల కేంద్రానికి చెందిన కౌలు రైతు మావి శ్రీ వెంకటయ్య (30) ఈ నెల 24న తన బైక్ పై మాల్ లో పత్తి విత్తనాలు కొనుగోలు చేయుటకు వెళ్తున్నాడు. కొండమల్లేపల్లి నుండి ప్రముఖ వ్యాపారవేత్త, కంకర క్రషర్ మిల్ యజమాని లింగారెడ్డి కోడల్లైన అమూల్య రెడ్డి వ్యాగన్ఆర్ కారు డ్రైవింగ్ చేస్తూ హైదరాబాద్ కు వెళ్తున్నది. చింతపల్లి మండలంలోని వింజమూరు గేటు సమీపంలోని రాగానే బైకును వెనక నుండి బలంగా ఢీకొట్టింది. బైక్ పై ఉన్న వెంకయ్య ఎగిరి కారు అద్దంపై పడి, తిరిగి రోడ్డుపై పడగా ఆపస్మార స్థితిలోకి వెళ్లాడు. చుట్టుపక్కల వాళ్లు అంబులెన్స్ లో కామినేని హాస్పిటల్‌కు తరలించారు. హాస్పిటల్లో చికిత్స పొందుతూ బుధవారం వెంకయ్య మృతిచెందాడు. మృతుడు యాదవ కులముకు చెందిన వారు కనుక గ్రామస్తులు చేయూతగా మండల కేంద్రంలోని యాదవులందరూ కలిసి ఏడు లక్షల రూపాయల విరాళాలు చేసి హాస్పిటల్ కి చెల్లించిన ఫలితం లేకపోయిందని, పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మృతునికి భార్య పార్వతమ్మ కుమారుడు చరణ్(8), చిన్న కుమార్తె అమ్ములు(2) ఉన్నారు. సెంటు భూమిలేని నిరుపేద రైతు కౌలు భూమి చేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడు. న్యాయం చేయాలని మృతదేహంతో హైదరాబాదులోని చంపాపేటలో ఉన్న లింగారెడ్డి ఇంటిముందు బంధువులు, కుటుంబీకులు ధర్నా చేసినప్పటికే ఇంటికి తాళం వేసి ఉంది. బంధువులు వల్లే కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో యాక్సిడెంట్ చేసిన అమూల్య రెడ్డి, లింగారెడ్డి ఇంటి ముందు ధర్నా నిర్వహించినప్పటికీ అక్కడ కూడా ఇంటికి తాళం వేసి వెళ్లిపోయారు. సమాచారం తెలుసుకున్న స్థానిక సీఐ ధనుంజయ గౌడ్ అక్కడికి చేరుకొని సమస్య తెలుసుకొని, వారికి నచ్చజెప్పి మృతుని కుటుంబానికి న్యాయం జరిగేలా, చేస్తానని హామీ ఇచ్చారు. అంబులెన్స్ లోని మృతదేహంతో తన స్వగ్రామమైన చింతపల్లికి చేరుకొని స్థానిక పోలీస్ స్టేషన్ ముందున్యాయం చేయాలని మృతదేహాన్ని ఉంచాలని బంధువులు ఆరోపించగా, మృతుని కుటుంబానికి తగిన న్యాయం జరిగేలా చేస్తానని, స్థానిక ఎస్సై యాదయ్య హామీ ఇచ్చారు. దీంతో మృతిని కుటుంబీకులు, బంధువులు ,అక్కడినుండి వెళ్లిపోయారు. 6 చిన్నపిల్లలు తన తండ్రి మరణించాడు అనే వార్త విని, కంటతడి పెట్టడంతో అక్కడి జనం హృదయాలను కలిచివేసింది. పలువురు కన్నీరు పర్యంతమయ్యారు. భార్య పార్వతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బి.యాదయ్య తెలిపారు.



వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో జలాశయాలలో నీటి లభ్యత తగ్గడం, భూగర్భ జలాలు అడుగంటడం వల్ల వ్యవసాయంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. యాసంగి పంట సాగు తగ్గడమే కాకుండా నీటి ఎద్దడి వల్ల వేసిన పైర్లు ఎండిపోయాయి. దాంతో గ్రామీణ పేదలకు వ్యవసాయ పనులు లేకుండా పోయాయి. వ్యవసాయ కూలీలు ఉపాధి హామీ పనుల వైపు మొగ్గుతూ మండుటెండల్లో మగ్గుతూ పనిచేస్తున్నారు. కరువు వల్ల ఈజీఎస్ పనులకు కూలీల సంఖ్య పెరుగుతోంది. కూలీలకు కనీసం నీడ, నీళ్లు, ప్రథమ చికిత్స కోసం మెడికల్ కిట్లు కూడా లేవు. వేసవిలో కూలీలకు 40 శాతం అధికంగా ఇచ్చే వేసవి అలవెన్స్ ను కేంద్రం రద్దు చేసింది.

ఉపాధి పనులే దిక్కు..

- కరువు ప్రభావంతో తగ్గిన వ్యవసాయ పనులు
- మండుటెండల్లో మగ్గుతున్న కూలీలు
- పనిచేసే చోట వసతులు కరువు

నవతెలంగాణ-నల్లగొండటౌన్

జిల్లాలో 1,63,136 కుటుంబాలకు చెందిన 2,68,703 కూలీలకు ఉపాధి కల్పించారు. 63,20,818 పని దినాలు కూలీలకు ఉపాధి కల్పించారు. కూలీలకు రూ.99.46 కోట్లు చెల్లించారు. ఉపాధి పనులకు గతం కంటే 20 శాతం మంది కూలీలు అదనంగా వెళ్తున్నారు. ఐటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఉపాధి కూలీ రేటు రూ 300 గా ప్రకటించింది.ప్రతి ఇంటికి ఏడాదిలో కనీసం వంద రోజుల ఉపాధి హామీ వేతనం అందించడం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో జీవనోపాధి భద్రతను పెంపొందించడం లక్ష్యంగా తెచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తూ వచ్చింది. వ్యవసాయ పనులే లేని పరిస్థితులలో ఈజీఎస్ పనులే ఆధారంగా మారుతున్నాయి.

కరువు వల్ల దెబ్బతిన్న వ్యవసాయ పనులు

నల్లగొండ జిల్లాలో కరువుఛాయలు నెలకొన్నాయి. జిల్లాకు ప్రధానమైన జలాశయాలైన ఎస్ఎల్‌బీసీ, ఎఎమ్మార్పీ ప్రాజెక్టులో నీటి లభ్యత తగ్గడం వల్ల యాసంగి సీజన్ జిల్లాలో రెండు లక్షలకు పైగా ఎకరాలలో సాగు విస్తీర్ణం తగ్గింది. నీటి ఎద్దడి వల్ల వరి, ఇతర మెట్ట పైర్లు ఎండిపోయాయి. అకాల వర్షాల వల్ల కూడా పంటలు దెబ్బతిన్నాయి. జిల్లాలో 2023 -24 సంవత్సరం కు సాధారణ వర్షపాతం 705.4 మి.మీ ఉండగా 2024 ఫిబ్రవరి,మార్చ్,ఏప్రిల్, మే నాటికి 540.4మి.మీ వర్షపాతం నమోదయింది ఇది గత ఏడాది కంటే 18. 3 శాతం తక్కువ. వాతావరణ పరిస్థితులు అనుకూలించక ఆశించిన రీతిలో పంటలు లేవు. దాంతో జిల్లావ్యాప్తంగా వ్యవసాయ కూలీలకు పనులు లేకపోవడంతో ఉపాధి పనులకు వెళుతున్నారు.

గిట్టని కూలి.... పెరగని పని దినాలు

ఉపాధి హామీ పనిలో రోజంతా కష్టపడి పనిచేసిన కూలి గిట్టుబాటు కావడం లేదు. కనీసం పని దినాలు పెంచే పరిస్థితి లేదు. జిల్లాలో ప్రస్తుతం ఉపాధి హామీ పనుల కింద కూలీల సంఖ్య పెరుగుతుంది. జిల్లాలో పనిచేస్తున్న కూలీకి రోజుకు కూలి రూ 180 చొప్పున చెల్లిస్తున్నారు. ఈజీఎస్ చట్టం ప్రకారం పెంచిన రోజువారి కూలీ రూ 271 ఇవ్వాలి. కొలతల పేరిట కూలీల చేసిన పనిని లెక్కించి కోతలు పెట్టి సగటు రూ 180 నుండి ఇస్తున్నారు. గిట్టుబాటు కాని మట్టిని తవ్వే పనులు కష్టంగా మారాయని కూలీలు ఆవేదన చెందుతున్నారు.

వేసవి అలవెన్స్ రద్దు చేసిన కేంద్రం

ఉపాధి హామీ చట్టం కింద పనిచేసే కూలీలకు ఎండాకాలంలో అదనపు అలవెన్స్ చెల్లించాలి. ఎండల తీవ్రతను బట్టి మార్చి, ఏప్రిల్, మే నెలలో 30 నుండి 40 శాతం వేసవి అలవెన్స్ చెల్లించాలి అది కూలీలకు కాస్త ఉపశమనంగా ఉండేది. ఐటీవల కేంద్ర ప్రభుత్వం ఈజీఎస్ ఇచ్చే వేసవి అలవెన్స్ ను రద్దు చేసింది. ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తుంటే ఇచ్చే వేసవి అలవెన్స్ ను కూడా కేంద్రం రద్దు చేయడం ఏమిటని కూలీలు ప్రశ్నిస్తున్నారు. పనిచేసే చోట నీళ్లు, నీడ సదుపాయం కూడా కల్పించడంలేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మండుటెండల్లో మగ్గుతున్నాం
కొప్పుల ధనమ్మ ఉపాధి కూలీ రెగట్టె గ్రామం, (కనగల్ మండలం)



మండుటెండల్లో మగ్గుతున్నాం. మట్టి తవ్వటం పని కష్టంగా ఉంది. గుణకం పట్టి పని చేస్తుంటే చేతులు బుగ్గలు వచ్చి అల్లాడుతున్నాం. మేమెంత పనిచేసిన కొలతలంటూ రోజు కూలి రూ 180 కి మించి రావటం లేదు. ఈ కష్టానికి రూ 600 కూలి ఇవ్వాలి. ఎండాకాలంలో అదనంగా 35శాతం అలవెన్స్ ఇచ్చేది దాన్ని బంద్ చేసింద్రు. ఎండకు మాడిపోతున్నాం. కనీసం నీడ, త్రాగే నీరు పెట్టట్లేరు, దెబ్బలు తగిలిన పడదెబ్బకు గురైన చికిత్స కోసం మందులు ఇచ్చేది అవి ఇవ్వటం లేదు.

రూ.600 వేతనం ఇవ్వాలి
తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నారి ఐలయ్య



ఉపాధి కూలీలకు రూ. 600 వేతనం ఇవ్వాలి. 100 రోజుల పని కల్పించాలి. నీళ్లు నీడతో పాటు మెడికల్ కిట్లను పని ప్రదేశాలలో ఉంచాలి. వ్యవసాయ పనులు లేక కూలీల సంఖ్య పెరిగింది. సరిపడా పని దినాలు కల్పించాలి. వారం వారం కూలీలకు వేతన బిల్లులు చెల్లించాలి. జియో ట్యాగింగ్ పద్ధతి తీసివేయాలి.



డీలర్లు కొనుగోలు రసీదు ఇవ్వాలి

- వ్యవసాయ సహాయ సంచాలకులు రామారావు నాయక్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ప్రస్తుత వానాకాలం సీజన్‌లో వ్యవసాయ ఉత్పత్తులు విత్తనాలు ఎరువులు, పురుగుమందుల అమ్మకంలో డీలర్లు ప్రతి రైతుకు కొనుగోలు రసీదు ఇవ్వాలని నకిరేకల్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు రామారావు నాయక్ పేర్కొన్నారు.స్థానిక రైతు వేదిక భవనంలో నకిలీ విత్తనాల నియంత్రణపై వ్యవసాయ, పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని అధీకృత డీలర్లకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రస్తుత వానాకాలం సీజన్‌లో వ్యవసాయ ఉత్పత్తులు విత్తనాలు ఎరువులు, పురుగుమందుల అమ్మకంలో డీలర్లు పాటించాల్సిన నిబంధనల గురించి వివరించారు. క్రయవిక్రయాల రికార్డును తప్పనిసరిగా పాటించాలని సూచించారు. స్టాక్ వివరాలు అమ్మకం ధరల పట్టిక ప్రతి షాప్‌లో డిస్‌ప్లే చేయాలని సూచించారు.

నకిలీ విత్తనాలు అమ్మితే పీడీ యాక్ట్ కేసు నమోదు : ఎస్సై అంతిరెడ్డి

ఎవరైనా రైతులకు నకిలీ విత్తనాలు క్రయ ,విక్రయాలు జరిపితే పీడీయాక్ట్ కేసు నమోదు చేస్తామని ఎస్సై అంతిరెడ్డి హెచ్చరించారు. నకిలీ విత్తనాలు జరిపే, వ్యక్తుల గురించి సమాచారం వ్యవసాయ శాఖకు, పోలీసువారికి తెలియజేయాలని కోరారు. మండల వ్యవసాయ అధికారి ఎడవల్లి గిరి ప్రసాద్ మాట్లాడుతూ అధీకృత డీలర్ లు విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందుల విక్రయ నియమాలు, జాగ్రత్తలు తప్పని సరిగా పాటించవలసిందిగా ఆదేశించారు.. లేని యెడల చట్ట పరమైన తగిన చర్యలు తీసుకొనబడును అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ఎండి లియాకత్ అలి, డీలర్లు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాల్లో బతుకమ్మ చిహ్నం చేర్చాలని కోరుతూ సీఎంకు స్పీడ్‌పోస్ట్



నవతెలంగాణ-ఆలేరుటౌన్

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ప్రభుత్వచిహ్నంలో బతుకమ్మ చిహ్నాన్ని చేర్చాలని కోరుతూ బుధవారం ఆలేరు పట్టణానికి చెందిన సామాజికవేత్త, మంచన మల్లేశం పట్టణంలోని పోస్టాఫీసు స్పీడ్ పోస్ట్ ద్వారా సీఎం రేవంత్‌రెడ్డికి హెడ్ పోస్ట్‌మాస్టర్ భూపాల్‌రెడ్డి ద్వారా వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం అందరు కష్టపడ్డారని, అందరి సహ కారంతోనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ విడిపోయిన తర్వాత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి రాజముద్ర లేదన్నారు.పూర్ణకుంభం వున్న రాజముద్ర విడిపోయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించామని గుర్తుచేశారు.తెలంగాణ రాష్ట్రానికి కొత్తగా ఏర్పడ్డ కేసీఆర్ ప్రభుత్వం వరంగల్ కాకతీయ కళాతోరణం, హైదరాబాద్‌కు చెందిన చార్మినార్‌తో తెలంగాణ రాజముద్రను తయారు చేయించారని, ఇందులో కాకతీయ కళాతోరణం, చార్మినార్ కంటే ముందు పూర్వకాలం నుండి ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా పూలను పూజించే ఆచారం తెలంగాణ ప్రజల్లో ఉందన్నారు. దానిని ఒక పండుగలా ప్రకృతిని ఆరాధించే విధంగా తెలంగాణ ప్రజలు జరుపుకుంటారన్నారు.గత ప్రభుత్వ కాలంలో బతుకమ్మను గిన్నీస్‌రికార్డులో కూడా నమోదు చేశారని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో బతుకమ్మ తెలంగాణ ప్రజలకు పోరాటానికి ఊతమిచ్చిందని తెలిపారు.బతుకమ్మకు చరిత్ర ఎంతో ఉన్నదని, తెలంగాణ రాష్ట్ర దశాబ్ధిఉత్సవాలలో భాగంగా కాకతీయ కళాతోరణం, చార్మినార్‌తో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రాజముద్రలో బతుకమ్మ చిహ్నాన్ని చేర్చినట్లయితే రాబోయేతరాలకు గుర్తుండి పోతుందని సూచించారు.



నిషేధిత పదార్థాలను విక్రయిస్తే కఠిన చర్యలు

- దుకాణదారులను హెచ్చరించిన ఎస్సై సైదులు

నవతెలంగాణ-నూతనకల్

ప్రభుత్వ నిషేధిత పదార్థాలైన గుట్కా, అంబర్, పాన్ పరాక్ లాంటి పదార్థాలను అక్రమంగా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై సైదులు దుకాణదారులను హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలో పలు దుకాణాలను తనిఖీ చేసి మాట్లాడారు. నిషేధిత పదార్థాలను విక్రయించిన వారి పైన తగిన చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని తెలిపారు. వారి వెంట పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



కౌంటింగ్ ప్రక్రియను నిశితంగా గమనించాలి

కలెక్టర్ హనుమంతు కే.జెండగే

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

కౌంటింగ్ ప్రక్రియను నిశితంగా గమనించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత్ కే.జెండగే మైక్రోఅబ్జర్వర్లకు సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జూన్ 4 న జరిగే కౌంటింగ్ ప్రక్రియపై మైక్రోఅబ్జర్వర్లకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. కంట్రోల్ యూనిట్లతో పాటు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు పరిశీలనకు మైక్రో అబ్జర్వర్లను నియమించామన్నారు.రిజల్ట్ ప్రక్రియను ఎప్పటికప్పుడు నమోదు చేసుకోవాలని, జనరల్ అబ్జర్వర్ కు నివేదికలు సమర్పించాలని సూచించారు.జిల్లా స్థాయి ట్రైనర్ నర్సిరెడ్డి, హరినాథరెడ్డి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శోభారాణి, జిల్లా లీడ్ బ్యాంకు అధికారి రామకృష్ణ పాల్గొన్నారు.



ఉపాధిహామీ పనులపై సమీక్షా సమావేశం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

గ్రామీణ ఉపాధి హామీపనులపై మండల కేంద్రంలో బుధవారం సత్యాంజనేయ ప్రసాద్ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఏప్రిల్ 2023 నుండి మార్చి 2024 వరకు నిర్వహించిన గ్రామీణ ఉపాధి హామీ పనులపై 14వ విడత సామాజిక తనిఖీ అంతర్గత అంశాలపై మాట్లాడారు.సామాజిక తనిఖీలో 331 పనులకుగాను కూలీల వేతనం రెండు కోట్ల 20 లక్షల 11 499 రూపాయలు కాగా, మెటీరియల్ కొరకు రూ.6,39,390 కాగా, మొత్తం రెండు కోట్ల 26 లక్షల 50వేల 890 రూపాయలు ఖర్చు చేశామన్నారు.

పనులలో జరిగిన తప్పిదాలపై చర్యలు

గ్రామీణ ఉపాధిహామీ పనులలో టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్ ద్వారా జరిగిన అవకతవకలకు పాల్పడిన అధికారులపై సమావేశంలో జరిమానా విధించారు.టెక్నికల్ అసిస్టెంట్‌కు రూ.11,415, పంచాయతీ కార్యదర్శులకు రూ.5,451, ఫీల్డ్ అసిస్టెంట్లకు రూ.789 మొత్తం రూ.17,655 పెనాల్టీ విధించామని ఎండీఓ సత్యాంజనేయ ప్రసాద్ తెలిపారు.ఈ కార్యక్రమంలో రీడింగ్ అధికారి సురేష్, ఎంపీఓ సలీం, శ్యామల, ఆదిత్య వర్ధన్, వీరమల్లు, వెంకటశివరావు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.



పెన్నా అనంతరామ శర్మ సేవలు మరువలేనివి

నవతెలంగాణ-హుజూర్ నగర్

కార్మిక వర్గానికి పెన్నా అనంతరామ శర్మ చేసిన సేవలు మరువలేనివని టీఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి శీతల రోశపతి అన్నారు. నల్లగొండలోని ఆయన నివాసంలో కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ పోరాట యోధుడుగా అనంతరామ శర్మకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. పలు పోరాటాల్లో పాల్గొన్న చరిత్ర ఆయనదన్నారు. రైస్ మిల్లులో పనిచేస్తున్న కార్మికులకు ఎనిమిది గంటల పని విధానం అమలు చేయాలని ఆయన చేసిన పోరాటం మరువ లేనిదని అన్నారు. ఆయన మరణం కార్మిక వర్గానికి తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సిరెడ్డి శ్రీనివాసరావు శర్మ చందు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
గురువారం | మే 30. 2024 | www.navatelangana.com

పెద్ద సైదులు చిత్రపటానికి నివాళులు



నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణంలోని బస్తి కాలనీకి చెందిన వరికుప్పల పెద్ద సైదులు దంచి కర్మ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సాధభూతి తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

ఎమ్మెల్యే వేముల ఆశీర్వాదం

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ మండలం మార్రూర్ గ్రామానికి చెందిన నకిరేకంటి శేఖర్ కుమార్తె వివాహానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. నకిరేకల్ పట్టణానికి చెందిన కొడిదల రాంబాబు కుమార్తె-కుమారుడిల నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమానికి, బట్టు ప్రకాష్ కుమార్తె కుమారుడి నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హజరై చిన్నారులను ఆశీర్వదించారు.

పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ పట్ల అవగాహన పొందాలి

- కలెక్టర్ హనుమంతు కె జెండగే

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ పట్ల పూర్తి అవగాహన పొందాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంత్ కే.జెండగే అధికారులకు సూచించారు. బుధవారం నాడు కలెక్టరేట్ సమావేశ మందిరంలో కౌంటింగ్ ఏఆర్ఓలు, కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్ సూపర్వైజర్లకు పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియపై జరిగిన శిక్షణా కార్యక్రమానికి హాజరై, మాట్లాడారు. జూన్ 4 తేదీన భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల సందర్భంగా జరిగే కౌంటింగ్ ప్రక్రియలో 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించి ప్రత్యేక హాలులో పోస్టల్ బాలెట్ లెక్కింపు కోసం 14 టేబుల్స్ ద్వారా లెక్కింపు జరుగుతుందన్నారు. ప్రతి టేబుల్‌కు తహసీల్దార్ స్థాయి ఏఆర్ఓ, ఒక కౌంటింగ్ సూపర్‌వైజర్లు, ఇద్దరు కౌంటింగ్ అసిస్టెంట్



సూపర్వైజర్లు నియమించామన్నారు.పోస్టల్ బ్యాలెట్ విధానంలో పోలింగ్ విధులలో వున్న సిబ్బంది, అలాగే హోమ్ ఓటింగ్ రెండు రకాలు ఉంటాయని, అలాగే ఇటిపిబిఎస్ (ఎలక్ట్రానిక్ ట్రాన్స్మిటెడ్ పోస్టల్ బ్యాలెట్ సర్వీస్) సర్వీసు ఓట్లను లెక్కించడం జరుగుతుందని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు పూర్తి పారదర్శకతతో నిర్వహించాలని, అందుకోసం పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుపై పూర్తి అవగాహన పొందాలని, ఏమైనా అనుమానాలుంటే మరొకసారి అడిగి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. కౌంటింగ్ రోజున ఉదయం 6.00 గంటల వరకు మీకు కేటాయించిన టేబుల్స్ వద్ద హాజరు కావాలని, లెక్కింపు ప్రక్రియను పారదర్శకంగా, పక్కాగా నిర్వహించాలని సూచించారు.జిల్లాస్థాయి ట్రైనర్స్ నర్సిరెడ్డి, హరినాథరెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శోభారాణి పాల్గొన్నారు.

విద్యా సదస్సును విజయవంతం చేయండి

నవతెలంగాణ-నకిరేకల్

డిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.సోమయ్య, జిల్లా అధ్యక్షులు ఎండి. కుర్షిద మియా, వెంకట్ రాములు ఉద్యోగ విరమణ సందర్భంగా ఈనెల 31న నల్లగొండలో SBR ఫంక్షన్ హాల్‌లో జరిగే విద్యాసదస్సును జయప్రదం చేయాలని జిల్లా ఉపాధ్యక్షులు బి వెంకటేశం కోరారు. బుధవారం నకిరేకల్ పట్టణంలో సదస్సు కరపత్రం ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సదస్సులో హరగోపాల్ వేణుగోపాల్ మార్క్స్ నేపథ్యంలో మనిషి, మార్క్స్ నేపథ్యంలో సమాజం అనే అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. సదస్సుకు ఉపాధ్యాయులు విద్యార్థులు ఉద్యోగులు ప్రజాసంఘాల బాధ్యులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ



కార్యక్రమంలో నకిరేకల్ జోనల్ శాఖ బాధ్యులు పి నరసింహ చారి, పి గోపాల్, పీ భూపాల్, కె మహేశ్వర్, జి అంజయ్య, కే యాదగిరి పాల్గొన్నారు.

రైలు కింద పడి యువకుని ఆత్మహత్య

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ రైల్వే స్టేషన్ సమీపంలో రైలు కిందపడి యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన బుధవారం జరిగింది. రైల్వే స్టేషన్ ఎస్ ఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ..పట్టణంలోని సీతరాంపురానికి చెందిన తస్నీరు సాయి కిరణ్ (26) గుంటూరు నుంచి సికింద్రాబాద్ వెళ్తున్న జన్మభూమి కింద పడి మృతి చెందాడు. మృతుని సెల్ ఫోన్‌లో తన చావుకు సోమగాని శ్రీను, మీసాల శ్రీనులు కారణమని వాట్సప్ మేసేజ్



చేసినట్లు ఉంది. ఎమ్మెల్యే సపోర్టుతో కుటుంబాన్ని చంపేస్తానని బెదిరించారని అందుకే చనిపోతున్నానని మేసేజ్ చేసి అత్మహత్య చేసుకున్నాడు. మృతుని బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహన్ని తల్లిదండ్రులకు అప్పగించినట్లు పేర్కొన్నారు .

ఒలంపియాడ్ పరీక్షలో సత్తా చాటిన ఠాగూర్

నవతెలంగాణ-చిట్యాలటౌన్

పట్టణ కేంద్రానికి చెందిన ఠాగూర్ విద్యాలయం విద్యార్థులు సేమ్స్ వారు నిర్వహించిన ఒలంపియాడ్ పోటీ పరీక్షల్లో సత్తా చాటారు. గత ఫిబ్రవరి నెలలో నిర్వహించిన పోటీలలో పాఠశాల విద్యార్థులు రాష్ట్ర, జోనల్ స్థాయి ర్యాంకులు సాధించారు. 7వతరగతికి చెందిన పొట్లపల్లి సాయి యశ్వంత్ రాష్ట్రస్థాయిలో 4వ ర్యాంకు, 9వ తరగతికి చెందిన పి.గాయత్రి రాష్ట్రస్థాయిలో 8వ ర్యాంకు సాధించారు.



జోనల్ స్థాయిలో మూడవ తరగతికి చెందిన ఏ.సిద్ధార్థ, ఎండి ఆదిబా, పదవ తరగతి పూర్తి చేసుకున్న బోయపల్లి వెన్నెల లు వరుసగా ఏడు, ఎనిమిది, తొమ్మిది, పది ర్యాంకులను సాధించారు. వీరికి త్వరలో ఏర్పాటు చేయనున్న కార్యక్రమంలో నగదు బహుమతితో పాటు సర్టిఫికెట్లను అందజేయనున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ విశ్వనాథ్ విద్యార్థులకు అభినందనలు తెలిపారు.



కూలీలకు పని కల్పించాలి

నవతెలంగాణ-కేతపల్లి



ఉపాధిహామీలో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు తప్పనిసరిగా పని కల్పించాలని అడిషనల్ డీఆర్‌డీఓ కే.నవీన్ కుమార్ అన్నారు. కేతపల్లిలో 13వ విడత సామాజిక తనిఖీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలలో జరిగిన ఉపాధి హామీ పనులపై గత వారం రోజులుగా గ్రామస్థాయిలో తనిఖీలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీపీఓ హెచ్ వేణుగోపాలరావు అంబుడ్స్ మెన్ ఎండి.గౌరీ రాష్ట్ర ఏపీ డ క్లస్టర్ ఏపీ డి .నరసింహారావు ఎస్టీఎం ఏ నరేందర్ ,ఎస్ఆర్పి కాశన్న ఏపీవో ఎస్ సురేందర్ ఏ ఎం గౌతమి ఏపీ ఎండి ఫయాజ్ సంపత్ కుమార్ లు పాల్గొన్నారు.

గీత కార్మికునికి గాయాలు



నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 15 వ వార్డ్ కు చెందిన కొండ సైదులు గౌడ్ అనే కల్లు గీత కార్మికుడు బుధవారం తాటి చెట్టు ఎక్కు తుండగా మోకు జారీ కింద పడి తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం నకిరేకల్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆ తర్వాత మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు. ప్రభుత్వం కొండ సైదులు గౌడ్ కుటుంబంను ఆదుకోవాలని నకిరేకల్ కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కొండ జానయ్య గౌడ్ కోరారు. కార్యక్రమంలో భూపతి వెంకట్ నారాయణ గౌడ్, కొండ యాదగిరి గౌడ్, కొండ శ్రీను గౌడ్, చౌగోని నాగయ్య గౌడ్, కొండ శ్రీను గౌడ్, మాదగోని వెంకన్న గౌడ్, కొండ లక్ష్మణ్ గౌడ్, చౌగోనీ లక్ష్మణ్ గౌడ్, కొండ వెంకటేశ్వర్లు గౌడ్, భూపతి ధర్మయ్య గౌడ్, చౌగోనీ కర్నాకర్ గౌడ్, భూపతి శంకర్ గౌడ్, తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ విప్‌ను కలిసిన ఐఎన్‌టీయూసీ-327 నాయకులు

నవతెలంగాణ-రాజపేట



ప్రభుత్వ వీప్, ఆలేరు శాసనసభ్యులు, బీర్ల ఐలయ్యను బుధవారం యాదగిరిగుట్ట తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ-327 భువనగిరి డివిజన్ సెక్రెటరీ క్యార నర్సింగరావు, భువనగిరి డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇంజ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఓరుగంటి నర్సమ్మ మృతి బాధాకరం

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-చింతపల్లి



మండల కేంద్రానికి చెందిన ఓరుగంటి యాదయ్య మాతృమూర్తి ఓరుగంటి నర్సమ్మ మృతి బాధాకరం అని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన ఆపార్టీ నాయకులు మల్లేష్, సిమర్ల కృష్ణ యాదవ్ తదితరులు ఉన్నారు.



స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

పట్టణానికి చెందిన జాగటి యాదయ్య గత పోయిన నెల గుండెపోటుతో మృతి చెందడంతో తన చిన్ననాటి కలిసి చదువుకున్నటువంటి స్నేహితులు తమ వంతు సహాయంగా యాదయ్య కుటుంబాన్ని ఆదుకునేందుకు రూ. 50 వేల నగదును బుధవారం స్నేహితుని నివాసం వద్ద భార్య రూపకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదయ్య మృతి ఎంతో బాధాకరమని తన స్నేహాన్ని మర్చిపోలేము అని అన్నారు. నగదు అందజేసిన వారిలో స్నేహితులు వెంకటమ్మ, హనుమంతు, శ్రీనివాస్, వెంకటరమణ, అంజయ్య, చంద్రశేఖర్ రెడ్డి ,భాస్కర్ తదితర స్నేహితులు పాల్గొన్నారు.



చల్లూరులో ప్రజాసేవా సమితి సాయం

నవతెలంగాణ-రాజాపేట

మండలంలోని చల్లూరు గ్రామానికి చెందిన బైకనీ బీరప్ప చనిపోగా ఆ కుటుంబాన్ని బుధవారం పరామర్శించి నివాళు లర్పించారు. సేవా సమితి తరపున 50 కిలోల బియ్యం అందజేశారు.ఈసందర్భంగా ప్రజా సేవాసమితి జనరల్ సెక్రెటరీ పోతరాజు శేఖర్ మాట్లాడుతూ బైకని బీరప్ప గ్రామంలో పాల సంఘం అధ్యక్షులుగా పాల సంఘం అభివృద్ధికి విశేష మైన సేవలు చేశారన్నారు. ప్రజా సేవా సమితి కార్యక్రమాలు, ప్రజలకు సేవ చేయడంలో, గ్రామాభివృద్ధిలో ముందువరుసలో తమ సమితి ఉంటుందన్నారు.ఈ కార్యక్రమములో మాటూరి బాలరాజుగౌడ్, బీమగాని మధుగౌడ్, పోతరాజు. ఎల్లయ్యనర్సయ్య, ఎర్ర స్వామి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేస్తే ఎన్ని లాభాలో తెలుసా..?



నవతెలంగాణ-నల్లగొండడెస్క్

వ్యవసాయ రంగంలో అధిక దిగుబడులు సాధించడం కోసం అనవసరంగా మోతాదుకు మించి రసాయన ఎరువులను ఉపయోగించడం వల్ల నేల సారం పూర్తిగా దెబ్బ తినడంతో పాటు రసాయన ఎరువులతో పండిన పంటలు తినడం ద్వారా అనేక రకాల అనారోగ్య సమస్యలు కూడా వస్తున్నాయి. అయితే సేంద్రియ పద్ధతుల్లో వ్యవసాయం చేస్తే పెట్టుబడి భారం తగ్గడంతో పాటు నాణ్యమైన అధిక దిగుబడి పొందవచ్చని వ్యవసాయ క్షేత్ర నిపుణులు చెబుతున్నారు.

అవి ఏమిటో చూద్దాం...

సేంద్రియ పద్ధతుల్లో వ్యవసాయం అంటే.రసాయనాలు వాడకుండా ప్రకటిలో లభించే ఆర్గానిక్ పదార్థాలను ఉపయోగించి వ్యవసాయం చేయడమే. మన పూర్వకాలంలో సేంద్రీయ వ్యవసాయమే ఎక్కువగా ఉండేది. అందుకే అప్పటి ప్రజలు ఆరోగ్యంగా, బలంగా ఉండేవారు.ఆ తరువాత రసాయన, క్రిమిసంహారక మందులు ఉపయోగించి వ్యవసాయం చేసే పద్ధతులు అందుబాటులోకి వచ్చాయి. అందుకే చాలామంది అనారోగ్యల పాలు అవుతున్నారు. క్రమంగా వ్యవసాయ రంగం తిరిగి సేంద్రియ వ్యవసాయం వైపే దష్టి సారించింది. ఈ సేంద్రియ వ్యవసాయం వల్ల నేల భూసారం పెరగడంతో పాటు అధిక దిగుబడులు రావడం, ఆ పంట ఆహారంగా తినడం వల్ల ఆరోగ్యం బాగుండడం జరుగుతోంది. అందుకే చాలామంది రైతులుసేంద్రీయ పద్ధతుల్లో వ్యవసాయం చేయాలని ఆసక్తి చూపిస్తున్నారు. సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయం చేస్తే నేల శక్తి పెరుగుతుంది. నేలలో హ్యూమస్ నిల్వలు పుష్కలంగా పెరిగి పంటకు కావలసిన పోషకాలను అందిస్తుంది.నేలకు నీటిని, పోషకాలను నిలువరించే గుణం పెరుగుతుంది. నేల నీటి నిల్వ సామర్థ్యం కలిగి ఉంటుంది. నేలలో నాణ్యతతో కూడిన ఉత్పాదకత జరుగుతుంది. సేంద్రియ పద్ధతిలో చేసే వ్యవసాయం ప్రకారం నేలను ఎక్కువసార్లు దున్న కూడదు. ఎక్కువసార్లు దున్నితే నేల కోతకు గురి కావడంతో పాటు నేలలో సూక్ష్మజీవులు, ఘనకాల సంఖ్య భారీగా తగ్గిపోతుంది. సేంద్రీయ పద్ధతిలో మిశ్రమ పంటలను సాగు చేయాలి. మిశ్రమ పంటలను సాగు చేయడం వల్ల చీడపీడల బెడద చాలావరకు తగ్గుతుంది. ప్రతి రెండు లేదా మూడు సంవత్సరాలకు ఒకసారి పంట మార్పిడి అనేది తప్పనిసరి. వృక్ష, జంతువుల ఎరువులను మాత్రమే అధికంగా ఉపయోగించాలి. అంటే పచ్చిరొట్ట పైర్లు, పశువుల ఎరువు కు మాత్రమే అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. పంట



పొలంలో మొక్కల మధ్య, మొక్కల వరుసల మధ్య సూర్యరశ్మి, గాలి బాగా తగిలే విధంగా ఉంటే అనవసర పిచికారి మందులు ఉపయోగించాల్సిన అవసరం ఉండదు.

చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని లక్ష్మాపురం గ్రామంలో కాంగ్రెస్ యువజననాయకులు బత్తుల నవీన్‌కుమార్ కుమారుడి డోలహోరణ కార్యక్రమంలో గురువారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.అనంతరం అదే గ్రామానికి చెందిన బత్తుల వెంకన్న కుమారుడి జన్మదిన వేడుకలో పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, నాయకులు గంగుల వెంకటరాజారెడ్డి, పున్న జగన్మోహన్, మందడి ప్రభాకర్ రెడ్డి, రవీందర్‌రెడ్డి, గుత్తా నర్సింహారెడ్డి,సిరిగిరెడ్డి నర్సిరెడ్డి, మహమ్మద్ జమీరుద్దీన్, గోదాసు పృథ్వీరాజ్, ఎండి రేహన్, శంబాల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా హనుమాన్ శోభాయాత్ర

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో బుధవారం భక్తాంజనేయస్వామి ఆలయప్రాంగణంలో హనుమాన్ మాలధారణ భక్తులు స్వామివారికి అభిషేకం, పూజలు నిర్వహించి భిక్షా కార్యక్రమాన్ని చేపట్టారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అభయాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణం నుండి హనుమాన్ శోభాయాత్రను ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 41 రోజులు మాలాధారణ వేసి భక్తిమార్గంలో హనుమంతునికి సేవలు చేస్తూ, హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ శోభాయాత్రను నిర్వహించడం శుభ సూచికమన్నారు.ఈ కార్యక్రమంలో గుండెలకనకయ్య, చాడ రాజు, అశోక్, రఘుపతిరెడ్డి, సంతోష్‌గౌడ్, విజేందర్‌రెడ్డి, నర్సింహులు, సోమిరెడ్డి, హనుమాన్ దీక్ష స్వాములు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మున్సిపాలిటీ చెందిన మంగమ్మ , నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను ఆర్థిక సహాయం కోరగా వెంటనే స్పందించి బుధవారం పదివేల ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, చిట్యాల మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య, కౌన్సిలర్ జడల పూలమ్మ, కనకదుర్గ ఆలయ కమిటీ చైర్మన్ మారగోని ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ ఎద్దులపురి కృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పుల పరమేష్, చిలువేరు శేఖర్, దేశపాక రాజేష్, జిట్ట బిక్షం తదితరులు పాల్గొన్నారు.



IN THE COURT OF THE IST ADDL JUNIOR CIVIL JUDGE (SPECIAL MOBILE COURT) AT NALGONDA.
O.S.NO. 62 OF 2024

Between:
Rasamalla Chandrakala and another. ...Plaintiffs.
AND
Puram Shiromani and others. ...Defendants.

To
All concerned.

Take notice that the plaintiffs had filed the above suit for declaration of title and perpetual injunction in respect of plaints schedule property and also to declare the plaintiffs are the legal heirs and successors of deceased Rachamalla Devaiah and the said suit is posted to 18-06-2024.

Therefore, if any body has got any objection, appear before the above court on the said date at 10-30 A.M., and submit in writing any representation or objection for such sale. Otherwise, the matter will be decided as per law.

SCHEDULE PROPERTY

Open land measuring Ac. 0-02 guntas in Sy.No. 483 situated at Gollaguda village of Nalgonda Taluk and District, now known as H.No: 5-12-520, Durga colony, BTS, Nalgonda town and district and bounded as follows.
North : Land of Neerudu Venkat Ramulu (Presently House of Neerudu Venkat Ramulu.
South: Land of Vendor (Present house of Doddi Padma)
East: Donka (25" feet Road.)
West: Donka (Houses of others)

//BY ORDER OF THE COURT//
MEREDDY NARSIMHA REDDY
Advocate, Nalgonda.

IN THE COURT OF THE IIND ADDL JUNIOR CIVIL JUDGE (FOR PROHIBITION AND EXCISE) AT NALGONDA.
O.S.NO. 177 OF 2024

Between:
Vaddegoni Sugunamma@ Sukunamma and others. ...Plaintiffs.
AND
Bank of Baroda,
Prakasham Bazar Branch,
Nalgonda town and District
Rep. by its Branch Manager and others ...Defendants.

To
All concerned.

Take notice that the plaintiffs had filed the above Suit for declaration for declaring that the plaintiffs are the legal heirs of the deceased Vaddegoni Biksham and the said suit is posted to 24-06-2024.

Therefore, if any body has got any objection, appear before the above court on the said date at 10-30 A.M., and submit in writing any representation. Otherwise, the matter will be decided as per law.

// BY ORDER OF THE COURT //
MEREDDY NARSIMHA REDDY
Advocate, Nalgonda.

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది

మహ్మద్ సైదాబి భర్త: జహంగీర్, **R/o.** ఇం.నెం.**35-459**, ప్రకాశ్‌నగర్, మిర్యాలగూడ, నల్లగొండ జిల్లాకు చెందిన డాక్యుమెంట్ నెం.**1310/1996** గలది రిజిస్ట్రేషన్ ఆఫీస్ నుండి ఇంటికి బైక్‌పై వెళ్తుండగా పోయినది.దొరికినవారు సెల్:**9948656589, 9949849647** కు తెలియజేయగలరు.

Lost of Certificates

Mrs. Sujatha Nimmakayala misplaced her Original 10th Marks Sheet, Intermediate Marks sheet while commuting from Vijetha College, Miryalaguda to My Home, Seetharampuram, Miryalaguda in the month of May. If any one finds the above documents then please contact the following address:- 14-1, Seetharampuram near CPM Office, Miryalaguda, Phone Number:-8885550506.